RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 319 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శుక్రవారం 07, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

- 8న ప్రత్యేక విమానంలో రానున్న ప్రధాని
- వందేభారత్ రైలుకు పచ్చ జెండా
- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ విస్తరణకు శంకుస్థాపన
- భారీ భద్రతా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్,ఏప్రిల్6(ప్రజామంటలు):** ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటన ఖరారయ్యింది. ఈ మేరకు షెడ్యూల్ కూడా విడుదల చేసారు. శనివారం ఉదయం 11:30 నిమి షాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి ప్రధాని మోడీ చేరు కోనున్నారు. అక్కడి నుండి 11:45కు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకొని.. 11:45 - 12 గంటల వ్యవధిలో వందే భారత్ ట్రైన్

మిగతా... 2లో

# దేశహితమే... మన అభిమతం

- దేశం కోసం బిజెపి కలలు కంటోంది
- అత్యున్నత స్థాయిలో నిలిపేందుకు యత్నం
- అవినీతి, వంశపారంపర్య రాజకీయాలకు కాలం చెల్లింది
- కాశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను చరిత్ర కింద మార్చేశాం
- హనుమంతుడి స్ఫూర్తిగా నేను చేయగలను అన్న దీక్ష తీసుకోవాలి
- పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మోడీ పిలుపు
- దేశప్రజలకు ప్రధాని హనుమాన్ జయంతి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్6(ప్రజా మంటలు):** హనుమాన్ చేయలేనిది అంటూ ఏదీ లేదని.. అలాగే బీజేపీ కార్యకర్తలు కూడా తలచుకుంటే ఏదైనా సాధించగలరని ప్రధాని మోడీ అన్నారు. హనుమాన్ మాదిరిగానే పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని సూచించారు. పేదలకు సామాజిక సేవ, న్యాయం చేయటమే బీజేపీ విధానం అని.. ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలకు నిరంతరం సేవ చేస్తుందని కీర్తించారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలు, నేతలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశం ఇచ్చారు. గురువారం ఉదయం ఆయన ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ప్రసంగించారు. హనుమాన్ జయంతి ఇదే రోజు కావటంతో.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. దేశంలోని కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ విధానం ఏంటో తెలియకుండానే.. బీజేపీపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నాయని.. అందుకే వారి అడ్రస్ గల్లంతు అయ్యిందన్నారు. దేశం కోసం బీజేపీ పెద్ద పెద్ద కలలు కంటుందని.. వాటిని సాకారం చేసి దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో నిలబట్టటం కోసం అకుంఠిత దీక్షతో పని చేస్తున్నామ న్నారు. దేశంలో అవినీతిపై యుద్ధాన్ని హనుమంతుడి తరహా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మిషన్ 2024 ప్రారంభించారు. రాబోయే ఎన్నికల ద్వారా దేశ ప్రజల కలలను సాకారం చేసే విధంగా కృషి చేయాల్సి ఉందన్నారు. దేశంలో అవినీతిపైనా, వంశపారంపర్య రాజకీయాలపైనా పోరాడేందుకు భారతీయ జనతా పార్టీకట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. బీజేపీకి అన్నిటి కన్నా దేశమే ముఖ్యమని చెప్పారు. ఆ పార్టీ 43వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ ఎంపీలను ఉద్దేశించి గురువారం ఆయన మాట్లాడారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, శాంతిభద్రతల సవాళ్ల నుంచి దేశాన్ని విముక్తి చేయడం కోసం బీజేపీ నిబద్ధతతో కృషి చేస్తోందన్నారు. బీజేపీకి సర్వస్వం దేశమేనని చెప్పారు. అవినీతిపైనా, వంశపారంపర్య రాజకీయాలపైనా పోరాడేం దుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. రామభక్త హనుమంతుని మాదిరిగా భారత దేశం నేడు తన శక్తి, సామర్థ్యాలను తెలుసుకుం టోందన్నారు.

మిగతా... 2లో



## ఢిల్లీలో విపక్ష ఎంపిల తిరంగా ర్యాలీ

- ఆదానీ వ్యవహారంపై జెపిసి ఎందుకు వేయరు
- 50 లక్షల కోట్ల బడ్జెట్‌ను చర్చ లేకుండా ఎలా ఆమోదిస్తారు
- నిలదీసిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,ఏప్రిల్6(ప్రజా మంటలు):** ఢిల్లీలో విపక్ష ఎంపీలు గురువారం తిరంగా మార్చ్ నిర్వహించారు. పార్ల మెంట్ నుంచి విజయ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు చివరి రోజుతో పాటు పార్లమెంట్ ముగిసింది. ఉదయం లోక్‌సభను స్పీకర్ నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత .. విపక్ష ఎంపీలు విజయ్ చౌక్ వరకు ర్యాలీ తీశారు. జాతీయ జెండాలు పట్టుకుని ఎంపీలు అంతా ర్యాలీలో పాల్గొన్నారు. పార్లమెంట్‌ను ప్రభుత్వమే నడపడం లేదని కాంగ్రెస్ ఎంపీ వేణుగోపాల్ అన్నారు. అదానీ స్కామ్ విషయాన్ని ఎందుకు చర్చించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తిరంగా ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్

మిగతా... 2లో

## బండికి బెయిల్

- షరతులతో మంజూరు.. 20 వేల పూచీకత్తు, ఇద్దరి జమానతు
- రాత్రి పది గంటలకు న్యాయమూర్తి అనిత ఆదేశాలు
- సాక్షులను ప్రభావితం చేయవద్దని స్పష్టీకరణ
- కరీంనగర్ జైలు నుంచి నేడు విడుదలయ్యే చాన్స్
- ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ వాదనలు.. ఉత్కంఠ



**హైదరాబాద్,ఏప్రిల్6(ప్రజామంటలు):** తీవ్ర ఉత్కంఠ.. సుదీర్ఘ, హోరాహోరీ వాదనల తర్వాత పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో 14 రోజుల రిమాండ్‌లో ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు బెయిల్ మంజూరైంది.రూ.20 వేల పూచీకత్తుతో పాటు ఇద్దరి జమానతు సమర్పించాలని హనుమకొండ నాలుగో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఇన్‌చార్జి న్యాయమూర్తి

మిగతా... 2లో

## నిన్న బండి.. నేడు ఈటెల రాజేందర్

- బిజెపి నేతలను టార్గెట్ చేసిన పోలీసులు
- నేడు వరంగల్ సిపి ముందు హాజరు కావాలని నోటీసులు



**హైదరాబాద్,ఏప్రిల్6(ప్రజా మంటలు):** తెలంగాణలో టెన్త్ ఎక్జామ్ పేపర్ లీక్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. టెన్త్ క్లాస్ పేపర్ లీక్ కేసు లో నోటీసుల పరంపర కొనసాగుతోంది. బండిపై కేసు పెట్టి జైల్లో తోసిన ప్రభుత్వం ఇప్పుడు ఈటెల రాజేందర్‌ను టార్గెట్ చేసింది. నిన్న బండి సంజయ్ అరెస్ట్ తర్వాత.. మరో ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. టెన్త్ పేపర్ లీకేజీ కేసులో పోలీసుల దూకుడు కొనసాగుతోంది. కమలాపూర్‌లో పేపర్ లీక్‌పై కూడా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్టేట్‌మెంట్ ను వరంగల్ పోలీసులు రికార్డు చేయనున్నారు. ఎమ్మెల్యే ఈటలకు ప్రశాంత్ పేపర్

మిగతా... 2లో



## ముంబైలో తొలి కరోనా మరణం

### అప్రమత్తం అయిన వైద్యులు

**ముంబై,ఏప్రిల్6(ప్రజా మంటలు):** 78 రోజులు తర్వాత ముంబైలో తొలి కరోనా మరణం నమోదైంది. 69 ఏళ్ల వృద్ధుడు జ్వరం, పొడి దగ్గు, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలతో మార్చి 15న చికిత్స కోసం వచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు. అతనికి మార్చి 27 న కోవిడ్ టెస్ట్ నిర్వహించగా పాజిటివ్ వచ్చిందని, చికిత్స కోసం సెవెన్‌హిల్స్ ఆసుపత్రికి తరలించామని వైద్యులు వెల్లడించారు. కోవిడ్ ఇన్‌ఫెక్షన్‌తో కార్డియాక్ షాక్, కిడ్నీకి గాయంకారణంగా అతడు మృతిచెందాడని బీఎంసీ ఆరోగ్య అధికారి తెలిపారు. తాజా కోవిడ్ -19 రిపోర్టు ప్రకారం ముంబైలో బుధవారం 221 కొత్త

మిగతా... 2లో

## ప్రజానాడి






## గురుకుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- బీసీ గురుకులాల్లో 5,129, ఎస్సీ గురుకులాల్లో 1,671
- ఎస్టీ గురుకులాల్లో 1,031 మైనారిటీల్లో 1,286 పోస్టులు
- ఈనెల 12 నుంచే వన్ టైం రిజిస్ట్రేషన్‌కు అవకాశం
- విభాగాలవారీగా మే 27 వరకూ దరఖాస్తుకు చాన్స్
- ఆగస్టు-సెప్టెంబరుల్లో పరీక్షల నిర్వహణకు ప్రణాళిక
- పకడ్బందీ నిర్వహణ, నిఘాకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్
- మరో 1,433 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజామంటలు):** నిరుద్యోగ టీచర్ అభ్యర్థులకు శుభ వార్త! వారి ఎదురు చూపులు ఫలించాయి. గురుకుల పోస్టుల భర్తీకి ఎట్టకేలకు మోక్షం కలిగింది. దాదాపు 11 నెలలుగా సాగుతున్న అస్పష్టతకు తెర దించుతూ.. 9231 గురుకుల పోస్టుల భర్తీకి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో అధికంగా ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ) పోస్టులు 4,020 ఉండగా.. జూనియర్ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, జూనియర్ కాలేజీల్లో లైబ్రేరియన్ పోస్టులు 2,008 ఉన్నాయి. అలాగే, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులు 1,276, లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, డిగ్రీ కాలేజీ లైబ్రేరియన్ పోస్టులు 868, పాఠశాల లైబ్రేరియన్లు 434, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు 275, డ్రాయింగ్, ఆర్ట్ టీచర్ పోస్టులు 134, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ మరియు టీచర్లు 92, మ్యూజిక్ టీచర్ పోస్టులు 124 ఉన్నాయి. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు విభాగాలవారీగా తేదీలను కూడా నిర్ణయించారు. టీజీటీ పోస్టులకు ఏప్రిల్ 28 నుంచి మే 27 వరకుబీ జూనియర్, డిగ్రీ కాలేజీల్లోని లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులకు ఏప్రిల్ 17 నుంచి మే 17 వరకుబీ పీజీటీలు, పాఠశాలల్లో ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్, ఆర్ట్, డ్రాయింగ్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, ఇన్‌స్ట్రక్టర్, మ్యూజిక్ టీచర్ పోస్టులకు ఏప్రిల్ 24 నుంచి మే 24 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు వన్ టైం రిజిస్ట్రేషన్‌ను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ట్రిబ్. తెలంగాణ.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 12 నుంచే చేసుకోవచ్చు. ప్రస్తుతం విడుదలైన నోటిఫికేషన్‌లో అధికంగా బీసీ గురుకులాల్లో 5,129 పోస్టులు భర్తీ అవుతుండగా, ఎస్సీ గురుకులాల్లో 1,671, ట్రైబల్ వెల్ఫేర్‌లో 1,031, మైనారిటీసలో 1,286, రెసిడెన్షియల్ సొసైటీల్లో 93, మహిళా సంక్షేమ, సీనియర్

మిగతా... 2లో

## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### వాయిదాలతోనే కాలంగడిపిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఏప్రిల్6(ప్రజా మంటలు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. ఎలాంటి చర్చలు లేకుండా కేవలం వాయిదాలతో సమావేశాలను మమ అనిపించారు. లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు షెడ్యూల్ ప్రకారం గురువారంతో ముగిశాయి. గురువారం ఉదయం సభ



ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిషన్ (జెపిసి) తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు పెద్ద పెట్టున నినాదాలు చేశాయి. స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన సభ గౌరవానికి భంగం కలిగించిందని, వారు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించారని స్పీకర్ ఆరోపించారు. స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభ ముగింపు ప్రసంగాన్ని పూర్తి చేసిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అదానీ సంక్షోభంపై జేపీసీ వేయాలని విపక్షాలు డిమాండ్ చేయడంతో.. బడ్జెట్ సమావేశాలు మొత్తం వాయిదాలతోనే ముగిశాయి.



## వడ్డీరేట్లు పెంచుతారన్న ఊహాగానాలకు చెక్

- ఆర్‌బిఐ వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగింపు
- ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

**ముంబై,ఏప్రిల్6(ప్రజా మంటలు):** ఆర్థిక మాంద్యం ప్రభావంతో మళ్లీ వడ్డీ రేట్లు పెంచుతారనే వార్తలకు తెరదించుతూ..వడ్డీ రేట్లను యధాతథంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొనసాగించింది. గురువారం ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. వడ్డీ రేట్లు పెంచటం లేదని.. యథాయథంగా కొనసాగిస్తామని వివరించారు. రెపో రేటు యథాతథంగా ఉంచాలనే నిర్ణయాన్ని మానిటరీ పాలసీ కమిటీ లోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు సమర్థించినట్లు వెల్లడించారు. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఆర్బీఐ గత ఆర్థిక సంవత్సరం నుంచి రెపో రేట్లు పెంచుతూ వస్తోంది. 2022 ఆర్థిక సంవత్సరంలో.. ఆర్బీఐ రెపోరేటును

మిగతా... 2లో

## పేపర్ లీకేజీలకు కెసిఆర్, కెటిఆర్‌లే బాధ్యులు

### మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పిలుపు

**హైదరాబాద్ ఏప్రిల్ 06 (ప్రజా మంటలు) :** తెలంగాణ లో ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంకు బీఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్, కేటిఆర్ లను భాద్యులు చేస్తూ వారిని శిక్షించాలని విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు ప్రజా స్వామిక వాదులంతా ఐక్యమై ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖ ద్వారా పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రశ్నపత్రాల లీకేజీల వ్యవహారంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు మీడియాకు జగన్ పేరుతో ఓ సుదీర్ఘమైన లేఖను విడుదల చేసారు. ఆ లేఖలోని సారాంశం. తెలంగాణంలో పరీక్ష పేపర్ లీకుల వరస ఘటనలు నిరుద్యోగుల్లో, విద్యార్థుల్లో గందర గోళాన్ని సృష్టిస్తున్నాయి.




కార్పొరేట్ విద్య సంస్థల కొమ్ముకాస్తున్న కేసిఆర్ వారి ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. మొన్న టీఎస్పీఎస్సీ గ్రూపు-1ప్రిలిమ్స్ పేపర్స్ లీకు, నిన్న పదోవ తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీకు, నేడు హింది పరీక్ష పేపర్ లీకు, ఊట్నూర్లో పదోవ తరగతి జవాబ్ పత్రాలు మాయం, ఇలా రోజుకొక్కటి చొప్పున లీకులు జరుగుతున్న పట్టించుకోకుండా నిరుద్యోగుల, విద్యార్థుల భవిష్యత్తు ను గాలికి వదిలేస్తున్నారు. గ్రూపు-1ప్రిలిమ్స్ సహా మొత్తం ఆరు పరీక్షలకు సంబధించిన 15 ప్రశ్న పత్రాలు లీక్ అయిన విషయాన్ని సిట్ తన విచారణలో తేల్చి చెప్పింది. ఇంతా భారీ స్థాయిలో ప్రశ్న పత్రాల లీకేజీ, పదోవ తరగతి ప్రశ్న పత్రాలు వరుసగా లీక్ అవుతుండడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యేశ పూర్వకంగా బాధ్యత రాహిత్యం, అలసత్వాని ప్రదర్శిస్తుంది. తెలంగాణ రాష్ట్రం తగల బడినా

మిగతా... 2లో

## ఢిల్లీలో విపక్ష ఎంపిల
# తిరంగా ర్యాలీ

**మొదటిపేజీ తరువాయి..**
ఖర్గే మీడియాతో మాట్లాడారు. 50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఎటువంటి చర్చ లేకుండా కేవలం 12 నిమిషాల్లో ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా సాగకూడదన్నదే మోడీ ప్రభుత్వ ధ్యేయమని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతుంది కానీ పాటించదని మండిపడ్డారు. అదానీ కుంభకోణంపై జెపిసితో దర్యాప్తు చేపట్టాలన్న ప్రతిపక్షాల డిమాండ్ నుండి దృష్టి మరల్చేందుకు పార్లమెంట్‌కు అంతరాయం కలిగించిందని మండిపడ్డారు. పైగా ప్రతిపక్షాలు సహకరించలేదని ఆరోపిస్తోందని మండిపడ్డారు. అధికార పార్టీ సభ్యులే పార్లమెంటులో గందరగోళం సృష్టించారని, ప్రతిపక్షాలను సభలో మాట్లాడేందుకు అనుమతించలేదని, తన 52 ఏళ్ల ప్రజాజీవితంలో ఎన్నడూ ఇలా జరగలేదని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం ముగిసిపోతుందని, నియంతృత్వం వైపు వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ చేపట్టేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. దీని వెనుక ఏదో రహస్యం దాగుందని, అందుకే విచారణకు భయపడుతోందని అన్నారు. అదానీ అంశంపై పార్లమెంటులో చర్చను పక్కదారి పట్టించేందుకే రాహుల్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చిందని మండిపడ్డారు. రాహుల్‌గాంధీపై మెరుపువేగంతో అనర్హత వేటు వేశారని, కానీ బిజెపి ఎంపిని దోషిగా నిర్ధారించి, మూడేళ్ల శిక్ష విధించి 16 రోజులైనా ఎందుకు అనర్హత వేటు వేయలేదని నిలదీశారు.

# బండికి బెయిల్

**మొదటిపేజీ తరువాయి..**
రాపోలు అనిత తీర్పు వెలువరించారు. దేశం విడిచి వెళ్లరాదని, సాక్షులను ప్రభావితం చేయకూడదని, కేసు విచారణకు సహకరించాలని న్యాయమూర్తి షరతులు విధించారు. అంతకు ముందు బెయిల్, కస్టడీ పిటిషన్లకు సంబంధించి గురువారందాదాపు ఎనిమిది గంటలపాటు హెూరాహోరీగా వాదనలు జరిగాయి. చివరికి, రాత్రి పది గంటలకు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో, సంజయ్ శుక్రవారమే కరీంనగర్ జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. పదో తరగతి హిందీ ప్రశ్న పత్రం లీకేజీ కేసులో సంజయ్‌ను ఏ1 నిందితుడిగా నమోదు చేయడంబీ కోర్టు 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై సంజయ్ బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తే.. పోలీసులు కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై కోర్టులో గురువారం వాదనలు జరిగాయి. పిటిషనర్ బండి సంజయ్ తరపున న్యాయవాదులు విద్యాసాగర్ రెడ్డి, చొల్లేటి రామకృష్ణ, వై.శ్యాంసుందర్ రెడ్డి, సంసాని సునీల్ వాదించారు. ప్రాసిక్యూషన్ తరపున రేవతి వాదించారు. న్యాయవాదులతో కోర్టు కిక్కిరిసిపోయింది. ఇరు వర్గాల మధ్య దాదాపు ఎనిమిది గంటలపాటు వాదనలు జరిగాయి. చివరికి, కస్టడీ పిటిషన్‌ను సోమవారానికి వాయిదా వేసిన న్యాయమూర్తి.. బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం తీసుకున్నారు. దాంతో, సంజయ్‌కు బెయిల్ వస్తుందా రాదా అనే ఉత్కంఠ నెలకొంది. బండి సంజయ్‌కు బెయిల్ ఇస్తే కేసులో ఇప్పటికే సేకరించిన ఆధారాలను, సాక్షులను ప్రభావితం చేసి తారుమారు చేసే అవకాశం ఉందని, బెయిల్ ఇవ్వకూడదని పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేవతి బెయిల్ పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో బెయిల్ మంజూరు చేస్తే ఇలాంటి పేపర్ లీకేజీ ప్రచారంలాంటి సంఘటనలు జరుగుతాయని వాదించారు. తద్వారా, రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పరీక్షలు ఇంకా జరుగుతున్నాయని, లీకేజీ వంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సంజయ్‌కు బెయిల్ ఇవ్వకూడదని వాదించారు. పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సంజయ్‌కు బెయిల్ ఇస్తే విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రస్థాయి చర్యలు చేపట్టే అవకాశం ఉందని, ఫలితంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుందని చెప్పారు.

కేసులో అత్యంత కీలకంగా భావిస్తున్న మొబైల్ ఫోన్‌ను సంజయ్ నుంచి ఇంకా స్వాధీనం చేసుకోలేదన్నారు. బెయిల్ మంజూరు చేస్తే సంజయ్ మరోసారి ఇలాంటి నేరాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అయితే, సంజయ్‌పై తప్పుడు కేసులు బనాయించారని ఆయన తరఫు న్యాయవాదులు అన్నారు. పేపర్ లీకేజీకి సంబంధించి బూరం ప్రశాంత్‌తో కలిసి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకు కుట్ర పన్నుతున్నారని సంజయ్ మీద కేసులు నమోదు చేశారని, అందులోని సెక్షన్లన్నీ తప్పుడు కేసులేనని పేర్కొన్నారు. కమలాపూర్ పాఠశాలలో పని చేస్తున్న చీఫ్ సూపరింటెండెంట్ ఏప్రిల్ 4న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో గుర్తు తెలియని వ్యక్తులు ఉదయం 11 గంటలకు ప్రశ్నపత్రాన్ని ఫొటో తీసుకున్నారని, ఎస్సెస్సీ 2019-20 వాట్సాప్ గ్రూపులో దానిని పోస్ట్ చేశారని, ఈ విషయం తన మిత్రుల ద్వారా తెలిసిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారని గుర్తు చేశారు. నిజానికి, ఉద్దేశపూర్వకంగా, అంతర్లీనమైన ఇతర కారణాలతోనే సంజయ్‌పై పిటిషన్ దాఖలు చేయించారని ఆరోపించారు. సంజయ్ ఇప్పటి వరకూ ఎవరినీ మోసం చేయలేదని, గౌరవప్రదమైన హెూదాలో ఉన్నారని, పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తమ క్లయింట్ న్యాయస్థానాలను గౌరవిస్తారన్నారు. రెగ్యులర్‌గా కోర్టుకు హాజరవుతారన్నారు. రిమాండ్‌లో ఉంచడం ద్వారా ఆయన కుటుంబం చాలా ఇబ్బంది పడుతోందన్నారు. అలాగే, ఈనెల 8న ప్రధాన మంత్రి మోదీ రాష్ట్రానికి వస్తున్నారని, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నవన్నీ తప్పుడు ఆరోపణలేనని, అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పోలీసులతో కుమ్మక్కై తప్పుడు కేసులు బనాయించారని వాదించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాల విచారణను పూర్తి చేశారని, ఇక మిగిలింది కేవలం చార్జిషీట్ దాఖలు చేయడం మాత్రమేనని తెలిపారు. పోలీసులు ఆరోపిస్తున్నట్లు ఆధారాలు, సాక్ష్యాలను నాశనం చేసే అవకాశాలు లేనేలేవని, న్యాయస్థానం విధించే ఎలాంటి షరతులకైనా లోబడి తమ క్లయింట్ నడుచుకుంటారని తెలిపారు. అయితే, సంజయ్ విడుదలకు సంబంధించి ఆయన తరఫు న్యాయవాదులు ఫోన్లో జైలు అధికారులను సంప్రదించారు. శుక్రవారం ఉదయం బెయిల్ ఉత్తర్వు పత్రాలను అందిస్తే విడుదల చేస్తామని అధికారులు చెప్పినట్లు తెలిసింది.

### కస్టడీ పిటిషన్ దాఖలు

అంతకుముందు బండి సంజయ్‌తోపాటు ఏ-2గా ఉన్న బూర ప్రశాంత్, ఏ-3 గుండబోయిన మహేశ్‌లను పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ కమలాపూర్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. వారిని అదుపులోకి తీసుకోవడం ద్వారా నిందితులు వాడిన వాట్సాప్ చాట్స్, ఇతరత్రా సాంకేతిక అంశాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయని, ఇవి కేసు పురోగతికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేవతి వాదనలు వినిపించారు. పదో తరగతి పరీక్షలు ఇంకా జరుగుతుండడం వల్ల విద్యార్థుల్లో భయాందోళనలు లేకుండా చూడాల్సి ఉందని, నిందితుల నుంచి సెల్ ఫోన్ డేటా సేకరించాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికీ పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్న మరికొంత మంది నిందితుల వివరాలు వీరి ద్వారా సేకరించాల్సి ఉందని, వీరిచ్చిన సమాచారం ఆధారంగా ఇంకా కొంతమంది సాక్షులను విచారించాల్సి ఉందని వివరించారు. సంజయ్ మద్దతుదారులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశాలున్నాయని వాదించారు. సంజయ్‌ను అరెస్ట్ చేసిన రోజున భారీ సంఖ్యలో మద్దతుదారులు హాజరయ్యారని, సంజయ్‌తోపాటు మరో ఇద్దరు నిందితులు ప్రశాంత్, మహేశ్‌లను పోలీస్ కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. అయితే, ఏ-2, ఏ3లకు కూడా నోటీసులు ఇవ్వనందున కేసువిచారణను న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు.

# దేశహితమే... మన అభిమతం

**మొదటిపేజీ తరువాయి..**
అవినీతి, శాంతిభద్రతల సమస్యలపై పోరాడేందుకు బీజేపీ ఆంజనేయుడి నుంచి స్ఫూర్తిని, ప్రేరణను పొందుతోందన్నారు. భక్తాంజనేయుడి జీవితాన్ని పరిశీలించినపుడు, 'నేను చేయగలను' అనే వైఖరితో ఆయన వ్యవహరించారని తెలుస్తుందన్నారు. అన్ని రకాలుగా ఆయన విజయం సాధించడానికి కారణం ఇదేనని తెలిపారు. హనుమంతుడు ఏ పనినైనా చేయగలడని, ఆయన ఏ పనినైనా అందరి కోసం చేస్తాడని, తన కోసం తాను మాత్రం ఏదీ చేసుకోడని అన్నారు. హనుమంతుడు పాటించిన విలువలు, ఆయన బోధనల నుంచి బీజేపీ, దాని కార్యకర్తలు నిరంతరం ప్రేరణ పొందుతారని చెప్పారు. సముద్రమంతటి సవాళ్ళనైనా ఎదుర్కొనేంత బలంగా భారత దేశం ఎదిగిందని చెప్పారు. హనుమాన్ జయంతి సంద ర్భంగా అందరినీ దీవించాలని ఆయనను ప్రార్థిస్తున్నానని తెలిపారు. రాచరికపు ఆలోచనా ధోరణిగలవారు పేదలను, వెనుకబడిన వర్గాలవారిని, హక్కులను పొందలేనివారిని 2014 నుంచి అవమానిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు కుటుంబ, కులతత్వవాదులని దుయ్యబట్టారు. భారత దేశం సాధిస్తున్న అభివృద్ధిని తక్కువ చేసి చూపుతున్నారని తెలిపారు. పేదలకు చేస్తున్న సేవలను ఎగతాళి చేస్తున్నారని మండిపడ్డారు. అధికరణ 370 గత చరిత్ర అవుతుందని ప్రతిపక్షాలు ఎన్నడూ ఊహించలేదన్నారు. బీజేపీ చేస్తున్న కృషిని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. ప్రతిపక్షాలు చాలా నిరాశతో ఉన్నాయని, 'మోదీ! నీ సమాధి తవ్వబడుతుంది' అనే స్థాయిలో ఆ నైరాశ్యం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం అనే నినాదాన్ని ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేవని, బీజేపీ మాత్రం సాంఘిక, సామాజిక న్యాయం కోసం, అన్ని వర్గాలవారి ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ సరుకులను అందజేస్తున్నామని, ఎటువంటి వివక్ష లేకుండా ఈ పథకం అమలవుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటే వంశపారం పర్యత, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతి అని చెప్పారు. బీజేపీ రాజకీయ సంస్కృతి అందరినీ కలుపుకొని పోవడమని తెలిపారు. బీజేపీ భారత దేశం కోసం పగలు, రాత్రి అనే తేడా లేకుండా పని చేస్తోందన్నారు. భారత మాతకు, రాజ్యాంగానికి, దేశానికి బీజేపీ అంకితమైంద న్నారు. దేశానికే పెద్ద పీట అనే మంత్రాన్ని మా ధర్మసూత్రంగా పెట్టుకున్నాం. 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి నమ్మకం, అందరి కృషి' అనే మంత్రంతో బీజేపీ పని చేస్తోందని మోదీ చెప్పారు. పార్టీ అధ్యక్షుడు నడ్డా తదితరులు పాల్గొన్నారు.

# నిన్న బండి.. నేడు ఈటెల రాజేందర్

**మొదటిపేజీ తరువాయి..**
పంపడంతో ఈ విషయంలో పోలీసులు మరింత ఫోకస్ పెంచారు. పేపర్ లీక్‌కు హుజూరాబాద్ నియోజకవర్గాన్నే ఎందుకు ఎంచు కున్నారు అసలేం జరిగింది.. దీని వెనుక ఎవరున్నారు..? కోణాల్లో పోలీసులు ఆరా తీయనున్నారు. ఈ మేరకు వరంగల్ పోలీసులు ఈటల రాజేందర్, పీఏకు నోటీసులు ఇవ్వనున్నారు. ఇటు బండి బెయిల్ పిటిషన్.. అటు పోలీసుల కస్టడీ పిటిషన్‌లపై న్యాయస్థానాలిచ్చే ఆదేశాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బండి సంజయ్ రిమాండ్‌ని కొట్టివేయాలంటూ హైకోర్ట్‌లో బీజేపీ లీగల్ సెల్ లంచ్ మోషన్ పిటిషన్ వేయగా.. మరోవైపు సంజయ్‌ని కస్టడీ కోరుతూ వరంగల్ పోలీసుల పిటిషన్ వేశారు. బండి సంజయ్ మొబైల్ ఫోన్ ఇవ్వలేదని.. ఫోన్ డేటాతో పాటు లీకేజ్ కేసులో లోతుగా విచారించాలని.. కస్టడీ పిటిషన్‌లో వేర్వేరు అంశాల్ని పోలీసులు ప్రస్తావించారు. బండి సంజయ్, ప్రశాంత్‌ను వారంపాటు పోలీసులు కస్టడీ కోరనున్నారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పోలీసుల నోటీసులు ఇచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఎమ్మెల్యే ఈటలకు ఇచ్చిన నోటీసుల్లో పోలీసులు తెలిపారు. వరంగల్ డీసీపీ ఆఫీస్‌లో హాజరుకావాలని పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల నోటీసుపై న్యాయసలహా తీసుకునే యోచనలో ఈటల ఉన్నారు. ఏ2 ప్రశాంత్ ఎమ్మెల్యే ఈటలకు ఉదయం 10.41 గంటలకు పేపర్ పంపాడని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఉదయం 9.30 గంటలకే ప్రశ్నాపత్రం లీకైనట్లు అసత్య ప్రచారం చేశారని వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు. మరోవైపు.. టెన్త్ పేపర్ లీక్ వ్యవహారంపై వరంగల్ సీపీ రంగనాథ్ పూర్తి వివరాలను వెల్లడించారు. టెన్త్ పేపర్ లీక్ కాలేదని, కాపీయింగ్ జరిగిందని వరంగల్ సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. తన స్నేహితులకు ఇవ్వాలని పేపర్‌ను బాలుడు ఫొటో తీసుకున్నాడని, కిటికీ పక్కనే పరీక్ష రాస్తున్న విద్యార్థి నుంచి క్వశ్చన్ పేపర్‌ను బాలుడు తీసుకున్నాడని, తీసుకున్న ప్రశ్నాపత్రం ఫొటోను శివగణేశ్‌కు పంపాడని రంగనాథ్ తెలిపారు. శివగణేశ్ ఆ ఫొటోను టెన్త్ స్టూడెంట్స్ గ్రూప్‌లో పెట్టాడని వివరించారు. వరంగల్‌లో టెన్త్ హిందీ పేపర్ లీకైనట్లు ప్రశాంత్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టాడని, కాపీయింగ్‌లో ఓ చానల్ మాజీ ఉద్యోగి పాత్ర ఉందని రంగనాథ్ వెల్లడించారు. ప్రశాంత్ హైదరాబాద్‌లోని మీడియా ఉద్యోగికి ప్రశ్నాపత్రం పంపాడని, ఉదయం 9.30 గంటలకు ప్రశ్నాపత్రం లీకైనట్లు అసత్య ప్రచారం చేశారని, ప్రశ్నాపత్రం కాపీయింగ్ ఘటనపై సెక్షన్ 5 కింద కేసు నమోదైందని సీపీ చెప్పారు.

# బండి అరెస్ట్‌పై లోక్‌సభకు తప్పుడు సమాచారం

**కేవలం అరెస్ట్ చేసి విడిచి పెట్టామని పోలీసుల వెల్లడి**

**ఈ సమాచారం ఆధారంగానే లోక్‌సభ బులిటెన్**

**తప్పుడు సమాచారంపై మండిపడుతున్న బిజెపి నేతలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్6(వెలుతురు):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ పై లోక్ సభ సెక్రటేరియట్ బులిటెన్ విడుదల చేసింది. 151 సీఆర్పీసీ కింద ముందస్తు కస్టడీలోకి తీసుకున్నామని బొమ్మల


LOK SABHA

BULLETIN-PART II

(General Information relating to Parliamentary and other matters)

Nos. 6621-6638] [Wednesday, April 05, 2023/ Chaitra 15, 1945 (Saka)

6621 Privileges & Ethics Branch

Arrest and Release of Shri Bandi Sanjay Kumar

The following communications dated 05.04.2023 from Inspector of Police, PS Karimnagar-II Town, Karimnagar Commissionerate, Telangana were received on 05.04.2023:-

"This is to inform that Shri Bandi Sanjay Kumar, Member of Lok Sabha was arrested in a case registered vide Cr.No. 147/2023 under section 151 of the CrPC (preventive arrest), for creating law & order problem on 05.04.2023 at 00.15 hours from his residence at Karimnagar and was shifted from Karimnagar to Bommala Ramaram PS of Rachakonda Commissionerate, Telangana State. He was later released from Police custody by Karimnagar Police and he is set at liberty on the same day."

రామారం పోలీసులు తెలిపినట్లు బులిటెన్ లో తెలిపింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నందుకే బండి సంజయ్‌ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్‌లో సంజయ్‌ని అరెస్ట్ చేసి తర్వాత రాచకొండ పరిధిలోని బొమ్మల రామారం స్టేషన్ కు తరలించినట్లు బులిటెన్ లో వెల్లడించారు. అనంతరం కస్టడీ నుంచి విడిచిపెట్టినట్లు లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీకి కరీంనగర్ పోలీసులు తెలిపారు. బండి సంజయ్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల నిరసనలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తుందని బీజేపీ నాయ కులు ఆరోపిస్తున్నారు.అయితే లోక్‌సభనే పోలీసులు తప్పుదోవ పట్టించారు. శాంతిభద్రతలకు భంగం కల్గిస్తున్నారని ముందు జాగ్రత్తగా అరెస్ట్ చేసినట్లు బులిటెన్‌లో వెల్లడించారు. తెలంగాణ పోలీసులు అందించిన సమాచారం ఆధారంగా బులిటెన్ విడుదల చేయడం గమనార్హం. లోక్‌సభకు రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చిందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. సంజయ్ అరెస్ట్‌పై బీజేపీ ఎంపీలు బుధవారం ప్రివిలేజ్ నోటీసులు ఇచ్చారు. నిన్నటి బులిటెన్‌ను లోక్‌సభ నేడు విడుదల చేసింది. లోక్‌సభ బులిటెన్‌లోని అంశాలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్తామని బీజేపీ ఎంపీలు ప్రకటించారు. టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో అరెస్టయిన బండి సంజయ్ జైలుకు వెళ్లారు. టెన్త్ పరీక్ష పేపర్ల లీకేజీతో సంబంధం ఉందంటూ మంగళవారం రాత్రి సంజయ్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. చివరికి లీకేజీకి ఆయనే ప్రధాన సూత్రధారి అని ప్రకటించారు.

ఏ1గా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. ఆపై నాటకీయ పరిణామాల మధ్య కోర్టులో హాజరు పరచగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారిస్తామని కోర్టు పేర్కొంది. దీంతో ఆయనను కరీంనగర్ జైలుకు తరలించారు. బండి సంజయ్‌ను పరామర్శించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, రాజాసింగ్ సహా పలువురు బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. బండి సంజయ్ అరెస్టును బీజేపీ అధిష్ఠానం తీవ్రంగా పరిగ ణించింది. కేంద్రమంత్రి అమిత్ షా , నడ్డా, తరుణ్ ఛుగ్.. తెలంగాణ నేతలతో మాట్లాడారు. అయితే పోలీ సులు ఇప్పుడు తప్పుడు సమాచరం ఇవ్వడంపై స్పీక ర్‌కు నేతలు ఫర్యాదు చేయనున్నారు.

# మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

**మొదటిపేజీ తరువాయి..**
ప్రారంభిస్తారు. 12:05 నిమిషాలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి పెరేడ్ గ్రౌండ్ కు వెళ్తారు మోడీ. 12:15 నిమిషాలకు కు పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకొని.. 1: 20 నిమిషాల వరకు పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ బహిరంగ సభలో పాల్గొన నున్నారు. అనంతరం అక్కడి నుండి 1:35 నిమిషాలకు బేగంపేట్ విమానాశ్రయంకు చేరుకొని విమానంలో ప్రధాని మోడీ చెన్నై వెళ్లనున్నారు. ఆయన ఈ పర్యటనలో మొత్తం రెండుగంటల పాటు నగరంలో పర్యటించనున్నారు. ఏప్రిల్ 8న హైదరాబాద్‌కు ప్రధాని మోడీ రానున్న సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులను శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాని రాక సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే రక్షణ దళం, సికింద్రాబాద్ రైల్వే పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌లోని 10 నెంబర్ ప్లాట్‌ఫాంపై పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు మళ్లించనున్నారు. సాయంత్రం వరకు ఆ ప్లాట్‌ఫాంపై రైళ్ల రాకపోకలు ఉండకుండా చర్యలు చేపట్టారు. దీనిపై ప్రయాణికులకు రైల్వే టీటీలు ముందస్తు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రధాని మోదీ సభ ఉంటుంది. సెంట్రల్ పోలీస్, సీఆర్‌పీఎఫ్, ఆర్పీఎఫ్, ఐబీ ఇంటెలిజెన్స్ పోలీసుల పర్యవేక్షణలో మోడీ సభ నిర్వహిస్తారు. ప్లాట్ ఫాం నెంబర్ 10లో ఉన్న సెంట్రల్ సీసీ కంట్రోల్ రూంలో ఆర్పీఎఫ్ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. 8న మొదట సికింద్రాబాద్- తిరుపతి మధ్య వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఇది దేశంలో 13వ వందేభారత్ రైలు. ఈ రైలు కారణంగా సికింద్రాబాద్-తిరుపతిల మధ్య ప్రయాణ సమయం 12 గంటల నుంచి ఎనిమిదిన్నర గంటలకు తగ్గిపోనుంది. హైదరాబాద్ నుండి ఆధ్యాత్మిక నగరం తిరుపతికి ప్రయాణించనున్న వారికి అనుకూలంగా ఈ వందేభారత్ రైలు సేవలు ఉండనున్నాయి. అనంతరం రూ. 715 కోట్లు ఖర్చు చేసి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నందు చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.ఇందులో భాగంగా రాబోయే 40 సంవత్సరాల వరకు ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను అందించటానికి వీలుగా రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 25,000 మంది ప్రయాణికుల నుండి రద్దీ సమయంలో 3,25,000 మంది ప్రయాణికులకు కూడా సౌకర్యాలను అందించగలిగేలా రైల్వే స్టేషన్ సామర్థ్యాన్ని పెంచనున్నారు. రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ ఏరియాను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. టెర్మినల్ బిల్డింగ్ నుంచి అన్ని ప్లాట్‌ఫామ్స్‌ను కలిపేలా 108 మీటర్ల ప్రత్యేక డబుల్ లెవెల్ వంతెనను ఏర్పాటు చేయనున్నారు. ఆధునికీకరణ పనులలో భాగంగా ఈస్ట్, వెస్ట్ మెట్రో స్టేషన్లకు, రైతిఫిల్ బస్‌స్టేషన్‌కు నేరుగా కనెక్టివిటీని ఏర్పాటు చేయనున్నారు.

మల్టీలెవెల్ కార్ పార్కింగ్, వచ్చివెళ్ళే ప్రయాణికులకు ప్రత్యేక మార్గాల ఏర్పాటు వంటి అనేక వసతులను అభివృద్ధి పనులలో భాగంగా కల్పించనున్నారు.

# పేపర్ లీకేజీలకు కెసిఆర్, కెటిఆర్‌లే బాధ్యులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుందని ప్రత్యేక రాష్ట్రం కోసం తెగించి పోరాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో విద్యార్థులు ప్రాణ త్యాగం చేశారు. అనేక మందిపై కేసులు బనాయించబడి జైలుకెళ్ళారు. తెలంగాణ వచ్చాకా నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందే కాని తగ్గలేదు. తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా వున్నా భర్తీ చేయడం లేదు కాని ఎన్నికల గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో 80 వేల ఉద్యోగాలు ఇస్తామని కేసిఆర్ మోస పూరిత ప్రకటన చేశారు. ఇప్పటికి 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ప్రకటించకుండా ఓట్ల ప్రయోజనాల కోసం నాన్చుతూ కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం కొన్ని పోస్టులను బదిలీలు, ప్రమోషన్ల పేరుతో ఉద్యోగ భర్తీలను దాట వేస్తుంది.2022లో ఉపాధ్యాయ నియమాకాల కోసం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించారు. ఈ అర్హత పరీక్షలో నాలుగు లక్షల మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరంతా టీఆర్టీ నొటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికి ఎనిమిది నెలలు గడిచిన ప్రభుత్వం వాటి ఊసు ఎత్తడం లేదు. డీఎడ్, బీఎడ్ అభ్యర్థులు కూడా గురుకుల పాఠశాల టీచర్ల నొటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. గ్రూపు-1 ప్రిలిమ్ పరీక్ష ప్రశ్న పత్రాలు, పదవ తరగతి తెలుగు ప్రశ్న పత్రం లీక్ కావడం, హిందీ ప్రశ్న పత్రాలు లీకు కావాడం పరీక్ష రాసిన జవాబు పత్రాల బండిల్స్ పోవడం అనే వరుస సంఘటనలు ప్రభుత్వ రంగ విద్యాలయాలపై బీఆర్ఎస్ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుంది. టీఎస్పీఎస్సీ, నిర్వహించిన గ్రూపు-1 ప్రశ్న పత్రాలు లీక్ సంబంధించి ఎలాంటి కట్టుదిట్టమైన ఏర్పాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించడం మూలంగా ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయి అనేది వాస్తవమే అయినప్పటికీ ఇందులో ముఖ్య మంత్రి కార్యాలయం పాత్ర కూడా వుంది. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల మూలంగా నిరుద్యోగులు, విద్యార్థులు గందరగోళంలో, అభద్రత భావంలో జీవిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరెట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి.పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అసలైన దోషులను కఠినంగా శిక్షించే వరకు పోరాడండి. అదేవిధంగా టీఎస్పీఎస్సీ పరీక్షల లీకేజీకి కారకులైన అధికారులను తొలగించి వారిపై తగిన చర్యలు చేపట్టాలి. నూతన బోర్డును ఏర్పర్చాలి. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి రెండు లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీలు చేపట్టాలి.

### వడ్డీరేట్లు పెంచుతారన్న ఊహాగానాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఆరు సార్లు పెంచింది. ఈ సారి కూడా ధరలు అధికంగా ఉండటం.. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం భయాలు ఉండటంతో.. మళ్లీ వడ్డీ రేట్లు పెంచుతారని అందరూ భావించారు. అయితే అలాంటి నిర్ణయం ఏమీ తీసుకోలేదంటూ దేశ ప్రజలకు ఊరటనిచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంతో హోంలోన్, పర్సనల్ లోన్ తోపాటు బ్యాంక్ అప్పులు తీసుకున్న వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈసారికి వడ్డీ రేట్లలో మార్పు లేకపోవటం గుడ్ న్యూస్ గా చెబుతున్నాయి వ్యాపార వర్గాలు.

### ఐస్‌క్రీమ్ తిన్న వారికి ఫుడ్‌పాయిజన్

**55మందిలో 25మంది పిల్లలకు అస్వస్థత**

**భోపాల్,ఏప్రిల్6(ప్రజా మంటలు):** మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో దారుణం జరిగింది. ఐస్ క్రీం తిన్న 55 మంది అస్వస్థకు గురయ్యారు. అందులో 25 మంది చిన్నారులకు ఫుడ్ పాయిజన్ అయింది. వాళ్లలో ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్తున్నారు. ఖర్గోన్ లో జరిగిన ఒక మతపరమైన కార్యక్రమానికి వచ్చిన వాళ్లంతా అక్కడ పెట్టిన ఐస్ క్రీం తిన్నారు. ఐస్ క్రీం తిన్నవాళ్లందరికీ కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు జరిగాయి. దాంతో వాళ్లంతా సమీపంలోని హాస్పిటల్‌లో చేరారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరు పిల్లలను మెరుగైన వైద్యం కోసం వేరే హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం ఆ 52 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. ఐస్ క్రీం తయారు చేసిన దినేష్ కుష్వాహాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫుడ్ పాయిజన్‌కు గల కారణం తెలుసుకోవడం కోసం.. అస్వస్థకు గురైన వాళ్లదగ్గరి నుంచి షాంపిల్స్ తీసుకుని టెస్టులకు పంపించారు.

# గురుకుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

సిటిజన్స్ శాఖలో 21 పోస్టులు భర్తీ కానున్నాయి. కాగా ఈ పోస్టులన్నీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ కానున్నాయి. ఇందుకు రోస్టర్ ప్రాతిపదికన రిజర్వేషన్ల ప్రక్రియను కూడా ఫైనల్ చేసినట్టు సమాచారం.

**ఆగస్టు, సెప్టెంబరులో పరీక్షలు**

గురుకులాల్లో పోస్టుల భర్తీకి పరీక్షలను ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో నిర్వహించాలని బోర్డు భావిస్తోంది. వివిధ పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ మే 27 నాటికి పూర్తవుతుంది. అనంతరం పరిశీలనకు 45-60 రోజుల వరకు సమయం పట్టనుంది. ఆ తర్వాత పరీక్షలను నిర్వహించాలని అధికారులు సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. ప్రస్తుతం తెలం గాణలో టీఎస్పీఎస్సీ, పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం తారస్థాయికి చేరడంతో వాటి ప్రభావం బోర్డుపై పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బోర్డులో నిఘాను పెంచనున్నారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి వరకూ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగించాలని రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు సొంతంగా ఒక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. ఇప్పటికే ట్రయల్‌ను కూడా పూర్తి చేసింది. ఏ రోజు ఏ ఉద్యోగి డ్యూటీ, ఏ సమయం నుంచి ఏ సమయం వరకు అనే వివరాలను కూడా పక్కాగా నమోదు చేసుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**మూడేళ్ల తర్వాత..**

తెలంగాణ ఏర్పడిన తర్వాత 2019-20లో గురుకులాల్లోని పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి.. అప్పట్లో దాదాపు 3,500 మందిని రిక్రూట్ చేశారు. మళ్లీ మూడేళ్ల తర్వాత ఇప్పుడు నోటిఫికేషన్ విడుదల చేశారు. వాస్తవానికి, రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ గత ఏడాది మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించారు. గురుకులాల్లో 9 వేలకుపైగా పోస్టుల భర్తీకి జూన్‌లో ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చింది. ఇటీవల మరో 2 వేల పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో, గురుకులాల్లో సుమారు 11,687 పోస్టులను భర్తీ చేసేందుకు అవకాశం ఏర్పడింది. కానీ, ప్రభుత్వం బీసీ గురుకులాలను, పాఠశాలలను పెంచడం.. అన్నింటికీ కలిపి ఒకేసారి నోటిఫికేషన్ ఇవ్వాలని యోచించడంతో ఇప్పటి వరకు ఆలస్యం జరిగింది. మొత్తం 11,687 పోస్టుల్లో 546 స్టాఫ్ నర్స్, హెల్త్ సూపర్‌వైజర్ పోస్టులను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా, 477 గ్రూప్-3, 4 పోస్టులను టీఎస్‌పీఎస్సీ ద్వారా నియమించుకునేం దుకు చర్యలు తీసుకుంది. ప్రస్తుతం 9,231 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఇవిపోగా, వివిధ విభాగాల్లో మరో 1,433 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులకు టెట్, తత్సమాన కోర్సులు రాసిన వారు సుమారు 3 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా.

**పరీక్షలపై ఎన్నికల ప్రభావం**

గురుకుల పోస్టుల భర్తీకి పరీక్షలను ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో నిర్వహించాలని బోర్డు భావిస్తోంది. అయితే, ఆ సమయంలో పరీక్షల నిర్వహణపై అసెంబ్లీ ఎన్నికల ప్రభావం పడుతుందేమోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది డిసెంబరులోపు అసెంబ్లీ ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంటుంది. నవంబరు, డిసెంబరుల్లోనే పోలింగ్ ఉండే అవకాశం ఉంటుంది. ఇందుకు రెండు నెలల ముందే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. దాంతో, పరీక్షల నిర్వహణపై ఎన్నికల ప్రభావం ఉంటుందని విశ్లేషిస్తున్నాయి. అయితే, ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారిక వర్గాలు అంటున్నాయి.

17 వేల పోస్టులకు అనుమతులెప్పుడో..?

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం ఖాళీ పోస్టుల్లో ఇంకా 17వేల పోస్టులు ఆర్థిక శాఖ ఆమోదానికి నోచుకోవడం లేదు. ఈ పోస్టులకు ఆ శాఖ నుంచి ఆమోదం ఎప్పుడు వస్తుందా? అని నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు అనుమతులు మంజూరు చేసిన పోస్టులకు ఆయా నియామక బోర్డులు దశలవారీగా నోటిఫికేషన్లు జారీ చేస్తున్నాయి. తాజాగా గురువారం గురుకుల విద్యాలయ సంస్థల్లోని పోస్టుల భర్తీకి నోటిషికేషన్ జారీ అయింది. ప్రభుత్వం మొత్తం 91,142 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రకటించగా.. ఇందులో 80,039 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ల ద్వారా భర్తీ చేస్తామని వెల్లడించింది. ఈ పోస్టులకుగాను ఇప్పటివరకు ఆర్థిక శాఖ దాదాపు 63 వేల పోస్టులకు అనుమతులు మంజూరు చేసింది. ఇంకా 17 వేల పోస్టులకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. వీటికి కూడా అనుమతులు వస్తే ఆయా నియామక బోర్డులు నోటిఫికేషన్లను జారీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా ఆర్థిక శాఖ ఆ పోస్టులకు అనుమతులు మంజూరు చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# అప్రమత్తం అయిన వైద్యులు

(మొదటి పేజీ తరువాయి)

కేసులు నమోదయ్యాయి. 204 మంది రోగులు కోవిడ్ చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం ముంబై నగరంలో 1,244 యాక్టివ్ కేసులు ఉన్నాయి. 80 మంది రోగులు ఆసుపత్రిలో ఉన్నారు. అయితే మహారాష్ట్రలో 569 కొత్త కేసులు, రెండు మరణాలతో నమోదయ్యాయి. వాటిలో ఒకటి ముంబైలో కాగా.. మరొకటి పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నమోదైంది. మహారాష్ట్రలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3,874కి చేరింది. కోవిడ్ కేసులు తగ్గించేందుకు తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నామని ఃఓఎ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మంగళ గోమారే తెలిపారు. పాజిటివ్ నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపుతున్నామని తెలిపారు. అయితే సతారాజిల్లాలో కోవిడ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నందున మాస్కులు తప్పనిసరి చేశామని ఆమె తెలిపారు. పబ్లిక్ ప్లేస్‌లలో తప్పనిసరిగా మాస్క్ ధరించాలని ప్రజలకు గొమారె సూచించారు. ఏవైనా కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు.





జగిత్యాలలో హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ఆలయాలలో జరిగిన ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.



జగిత్యాల గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం అరవింద్ నగర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకురాలు డా. బోగ శ్రావణిప్రవీణ్.



జగిత్యాల ధరూర్ క్యాంప్ లోని కోదండ రామాలయంలో రాముల వారిని దర్శించుకొని, ఒడు బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. పాల్గొన్నకౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్, టెంపుల్ చైర్మన్ బ్రాహ్మండబేరి నరేష్, మహిళలు తదితరులు

## సుమన్ రావు జన్మదినం సందర్భంగా రక్తదానం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** కావేరీ సీడ్స్ ఏజీఎం పామేర సుమన్ రావు జన్మదినం పురస్కరించుకొని సుమన్ రావుపై ఉన్న అభిమానంతో సుమన్ రావు సైన్యం ఆధ్వర్యంలో తన మిత్రులు గట్ల నర్సింగాపూర్ లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ అందించారు. అనంతరం జన్మదిన



కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంగ సంపత్, లయన్ కడారి రమేష్, మాజీ ఎంపీటీసీ తాల్లపల్లి జయంత్, పోల్నేని రామకృష్ణారావు, బొడిగే శ్రీనివాస్, సాయిరాం, బొల్లంపల్లి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ రావు మాట్లాడుతూ%ొా%. తనపై చూపుతున్న అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ఏ కష్టం వచ్చినా ఒక అన్నగా, కుటుంబ సభ్యుడిగా నిలుస్తానని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఏప్రిల్ 11న మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు

**హుజురాబాద్ ఏప్రిల్ 06 (ప్రజా మంటలు):** 11వ తేదీ మంగళవారం హుజురాబాద్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంపీడీవో వేముల విజయలక్ష్మి తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు అధికారులు సకాలంలో హాజరై మండలంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, జరిగిన అభివృద్ధి పనులపై చర్చలో పాల్గొనాలని ఆమె కోరారు.

# నర్మెట్టలో భాజపా 43వ ఆవిర్భావ దినోత్సవం

- పండ్లు, స్వీట్ పంపిణీ

**నర్మెట్ట ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి బూత్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నర్మెట్ట మండల కేంద్రం బిజెపి మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడ నిర్వహించడం జరిగింది అనంతరం పండ్లు, స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ నర్మెట మండలంలోని వివిధ బూతులలో భూత్ అధ్యక్షులు చేతులమీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రారంభంలో జనసంగ్ ఆవిర్భవించిన పార్టీ అనేక కారణాల చేత రూపాంతరం చెంది. 1980లో భారతీయ జనతా పార్టీగా మారిందని, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అలాంటి మహానీయుల చేతుల మీదుగా పురుడోసుకున్న ఈ పార్టీ ఈరోజు ప్రపంచంలోనే ఎక్కువ మొత్తంలో సభ్యత్వాలు కలిగి ఉండి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా మారిందని కొనియాడారు. ఏకాత్మత మానవతావాదం అంత్యోదయ యోజన సిద్ధాంతాలుగా దేశంలోనే అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంగా ఈ పార్టీ పనిచేస్తుందని, ప్రజాస్వామ్య విలువలను కలిగి ఉండి సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాజ్ నినాదాలతో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై పేపర్ లీకేజీ కేసు కుట్రలో భాగమేనని అన్నారు. టీఎస్పీఎస్సీ లీకేజ్ వైఫల్యాలను ప్రభుత్వ తప్పిదాలను ఐటి శాఖ మంత్రి గా ఉన్న కేసిఆర్ కొడుకు పాత్రను ఎత్తిచూపుతూ 30 లక్షల నిరుద్యోగుల కుటుంబాల పక్షాన గలమెత్తుతూ అలుపెరగకుండా బిజెపి చేస్తున్న ఉద్యమాలను నిలువరించేందుకు కార్యకర్తల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కెసిఆర్ ప్రభుత్వం బండి సంజయ్



గారిపై టెన్త్ పేపర్ లీకేజ్ కేసు మోపి జైలుకు పంపిందని అన్నారు. బండి సంజయ్, బిజెపి నాయకులు కేసులకు భయపడరు. ఎన్నిసార్లైనా ప్రజల కోసం జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న నీచ రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు షాతేల్లి రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, వెంకటేష్ బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీనివాస్, అవినాష్, బూత్ అధ్యక్షులు ప్రభాకర్, జహంగీర్, నాగేష్, రవి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

- ప్రత్యేక అధికారుల ద్వారా పర్యవేక్షణ, తనిఖీలు
- ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణకు చర్యలు

**జనగామ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జనగామ మండలం నిడిగొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగాల గణపురం మండలం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పదవ తరగతి పరీక్షలు నిర్వహణ కోసం ఇప్పటికే ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాస్ కాపింగ్ జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి జిరాక్స్ సెంటర్ లను మూసి వేయడం జరిగిందని పోలీసు సిబ్బందితో నిరంతరం భద్రత కల్పిస్తున్నామని పరీక్ష విధుల లో పాల్గొనే సిబ్బందినీ సైతం అప్రమత్తం చేయడం జరుగుతుందని, ఇతరులను ఎవరిని పరీక్షా కేంద్రాల వద్దకు ఎట్టి పరిస్థితిలో అనుమతించడం లేదన్నారు. ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందని జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా పరీక్షల నిర్వహణ కోసం నియమించడం జరిగిందని వారి ద్వారా సెంటర్ల తనిఖీలు చేయించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని అన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలు పరిశీలించారు. స్టేట్ అబ్జర్వర్ విజయలక్ష్మి భాయ్ టీఎస్ ఎంఎస్, జడ్.పి.హెచ్.ఎస్, ఆశ్రమ పాఠశాల, నర్మెట్ట, జడ్పీహెచ్ఎస్ తరిగొప్పుల పాఠశాలలో జరుగుతున్న



పదవ తరగతి పరీక్షల సరళిని ఆమె పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, సంబంధిత సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## భార్య ఆత్మహత్య చేసుకుందని

# రివాల్వర్‌తో కాల్చుకున్న ఎస్.ఐ. శ్రీనివాస్

**జనగామ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** భార్య ఆత్మహత్య చేసుకోగా మనస్తాపానికి గురై ఓ ఎస్.ఐ. రివాల్వర్ తో కాల్చుకుని సూసైడ్ చేసుకోవడం కలకలం రేపింది. ఈ ఘటన జనగామలో పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. జనగామ



ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్(50) భార్య స్వరూప (42)బాత్రూంలో వెంటిలేటర్‌కు ఉరివేసుకొని మృతి చెందింది. ఆమె మరణంతో చలించిపోయిన ఎస్ఐ వెంటనే తన సర్వీస్ రివాల్వర్‌తో బాత్రూంలో కాల్చుకొని కుప్పకూలిపోయాడు. వాటర్ సిబ్బంది రివాల్వర్ శబ్దం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి జనగామ డీసీపీ సీతారాం ఇతర పోలీస్ అధికారులు చేరుకొని ఎస్సైని వెంటనే జనగామ ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికి ఫలితం లేకపోయింది. ఆయన ఆసుపత్రిలో మృతి చెందాడు. కుటుంబ కలహాల కారణంగా భార్య మొదటగా బాత్రూంలో చీరతో ఉరి వేసుకున్నట్లు తెలుస్తుంది. ఆమె మరణాన్ని తట్టుకోలేక క్షణికావేశంలో అదే బాత్రూంలో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని మృతి చెందాడు. జనగామ పట్టణ వాసులకు సుపరిచితుడుగా, స్నేహశీలిగా ఎస్ఐ శ్రీనివాస్.ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో జనగామ పట్టణంతో పాటు, పోలీస్ విభాగంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.ఇటీవల పెద్ద కుమారుడి వివాహం ఎంతో ఘనంగా జరిపించాడు. మృతదేహాలను స్వగ్రామానికి





తరలించేందుకు పోలీస్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు. కుటుంబ కలహాల కారణంగా క్షణికావేశంలో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఎస్సై శ్రీనివాస్ స్వగ్రామం బెల్లంపల్లి కాగా, స్వరూప స్వగ్రామం జమ్మికుంట. కొద్దిరోజుల క్రితమే ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా శ్రీనివాస్ పదోన్నతి పొంది జనగామలో విధులు నిర్వహిస్తున్నాడు. ఫ్రెండ్లీ ఆఫీసర్‌గా డిపార్ట్‌మెంట్‌లో శ్రీనివాస్‌కు మంచి పేరు ఉంది. శ్రీనివాస్ ఆత్మహత్యతో డిపార్ట్‌మెంట్ వర్గాల్లో విషాద చాయలు అలుముకున్నాయి.

## వైభవంగా హనుమాన్ జయంతి

**కోరుట్ల ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** పట్టణంలోని గడి బురుజు వద్ద గల సంకట మోచన హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు చింత సునీల్ వైదిక నిర్వహణలో ఘనంగా జరిగాయి. ఉదయం నుండి పుణ్యవచనం, నవగ్రహ, యోగిని, సర్వతో భద్ర మండల స్థాపన మూలవిరాట్టుకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆ తర్వాత స్థాపిత దేవతా హవనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ఫణీంద్ర శర్మ, రాంచెంద్రం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## శనివారం సూరారంలో ఉచిత వైద్య, ఆరోగ్య ఔషధ శిభిరం

**సికింద్రాబాద్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** సూరారం కాలనీలోని సాయిబాబా నగర్ అంజిరెడ్డి బస్తీ సాయిబాబా గుడి ఆవరణలో ఈనెల 8 శనివారం రోజున కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ సహకారంతో




ఉచిత వైద్య, ఆరోగ్య ఔషధ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ హెల్త్ క్యాంపులో నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ వైద్య నిపుణులు ఈసందర్భంగా క్యాంపుకు వచ్చే వారికి డయాబెటిస్, బీపీ, ఒబేసిటీ, ఈసీజీ, ఫిజియోథెరపీ, హెచ్.జీ పరీక్షలు నిర్వహించి, మందులను ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని సూరారం ప్రాంతంలోని ప్రజలు వినియోగించుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా జరిగిన హనుమాన్ జన్మోత్సవ్ వేడుకలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** హనుమాన్ జన్మోత్సవ్ వేడుకలు సికింద్రాబాద్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. బన్సీలాల్ పేట , పద్మారావునగర్, బౌద్ధనగర్, వారాసిగూడ, సీతాఫల్



మండి తో పాటు పలు ప్రాంతాల్లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీస్వామి వార్లను దర్శించుకొని పూజలు చేశారు. శ్రీరాముడి, శ్రీఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలతో నిర్వహించిన శోభాయాత్రలు అందరిని ఆకట్టుకున్నాయి. బేగంపేట లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్

**జనగామ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జనగామలో న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. న్యాయ వాదులు విలేకరులు, రాజకీయ నాయకులు పాల్గొన్న ఈ ఇఫ్తార్‌లో జమాల్ షరీఫ్ మాట్లాడుతూ రంజాన్ నెల పర్వదిన సందర్భంగా



ముస్లింలు ఉపవాసం ఉంటారని, ఈనెలలో ముస్లింలు రంజాన్‌లో ప్రత్యేక నమాజులు రోగాలు ఉండి అల్లాతో ప్రార్థన చేస్తారు. ఇఫ్తార్ విందులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు, ఎండి రెఫీ మతీన్, అడ్వకేట్ ఎండి అబ్దుల్ మన్నాన్, రషీ, సల్మాన్, నహీద్, బాబా, అస్పర్, పాషా, ఆరీఫ్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** సందర్భంగా ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో



పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు అదేపు శ్రీవర్ధన్, కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, దమెర గ్రామ ఎంపీటీసీ గొర్రె అదం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిదురాల వెంకటేష్, సోలంకి రాజేశ్వర్ రావు, రావుల సంపత్, నాంపల్లి అశోక్, అల్లి కుమార్, పాటి బాగువాన్, శ్రావన్, మంతర్తి శ్రీకాంత్ అంచనగిరి వెంకట్, తదితులున్నారు.

# బండిని ఢీకొన్న కారు!

తెలంగాణలో ఇప్పుడు రాజకీయాలు మొత్తం బిఆర్ఎస్.. బిజెపిల చుట్టే తిరుగుతున్నాయి. పేపర్ల లీకేజీ కాస్తా రాజకీయ కలకలం రేపింది. బండి సంజయ్ అరెస్ట్‌తో ఈ రెండు పార్టీల మధ్య రాజుకున్న అగ్గి మరింత ఎగిసిపడేలా ఉంది. ఈ క్రమంలో టెన్త్ హిందీపేపర్ లీక్ వ్యవహారంలో బండి సంజయ్‌ను దోషిగా నిలబెడుతూ..అరెస్ట్ చేయడంతో ఉన్నట్టుండి తెలంగాణ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. లిక్కర్ స్కామ్‌లో ఇడి విచారణ ఊపందుకున్న వేళ కవితను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం సాగింది. అలాగే కవితను అరెస్ట చేస్తే ఇక్కడా బిజెపి నేతలపై ఏదో కేసు పడుతుందన్న ప్రచారం సాగింది. మొత్తంగా ప్రధాని 8న తెలంగాణ పర్యటనకు వస్తున్న వేళ ..బండి సంజయ్ అరెస్ట్ రాజకీయంగా కలకలంగానే మారింది. దీనికి బిజెపి కూడా ఎత్తులు వేస్తోంది. ఈ వ్యవహారంలో నిజంగానే బండి సంజయ్ పాత్ర ఉంటే నిగ్గు తేల్చాల్సిందే. పరీక్షల పేపర్లు ఎక్కడా లీక్ కాలేదన్నది మాత్రం వాస్తవం. ఎందుకంటే వికారాబాద్, హన్మకొండల్లో పేపర్లు పరీక్ష హాలులో ఇచ్చిన తరవాత మాత్రమే బయటకు రావడం..వాటినే లీక్‌గా ప్రచారం చేయడం జరిగిందన్నది కనిపిస్తున్న నిజం. ఇలా చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటే కూడా అదీ దగుల్బాజీతనమే కాగలదు. రాజకీయంగా ఎంతైనా కొట్లాడాలే తప్ప..ఇలా లీకుల పేరుతో విద్యార్థుల్లో గందరగోళం సృష్టిం చడం సరికాదు. ఇదే నిజమైతే బిజెపి తాను తీసుకున్న గోతిలో తానే పడిందని చెప్పాలి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీలో ఇప్పటికే కెసిఆర్ ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింది. దానినుంచి బయట పడేందుకు మంత్రులు కెటిఆర్ తదితరులు చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర అసహనాన్ని పెంచాయి. ఈ క్రమంలో టెన్త్ పేపర్ల లీక్ అంటూ చేసిన రభస మాత్రం క్షమించరానిదే. ఈ మొత్తం వ్యవహారంలో బిజెపి, బిఆర్ఎస్‌లకు ఒకరికి సానుభూతి, మరొకరికి రాజకీయ ఆయుధం దక్కిందని చెప్పడానికి లేకుండా పోయింది. ఇదిలా వుంటే తెలంగాణ ప్రజల్లో ఇప్పటికే తీవ్ర అసంతృప్తి ఉంది. అధికార బిఆర్ఎస్ తీరుపట్ల ప్రజల్లో ఆగ్రహం ఉంది. ఎందుకనో కెసిఆర్ వాటిని పసిగట్టడం లేదు. ఇకపోతే వాటిని ప్రత్యామ్నాయంగా మలిచే శక్తి ఏ ప్రతిపక్షానికీ లేకుండా పోయింది. ఈ క్రమంలో అధికారపక్షానికి ఎదురులేనట్టే కనిపించింది. కానీ పరిస్థితులు నాటకీయమైన మలుపు తిరిగాయి. ప్రత్యర్థులకు కొత్తశక్తులేవీ సమకూరలేదు కానీ, ప్రభుత్వమే తనంతట తాను ఉచ్చు బిగించుకుంటోంది. లిక్కర్ స్కామ్, పేపర్ల లీకేజీ తదితర వ్యవహారాల్లో అధికార పార్టీ తీరును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కెసిఆర్ తన బిడ్డ పట్ల ఓ రకంగా మిగతావారిపట్ల మరో రకంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం ఉంది. ఈ క్రమంలో అటు అధికార పక్షానికి..ఇటు విపక్షాలకు నైతికత లేదని తేలింది. కల్వకుంట్ల కవితకు, కేంద్ర ఏజెన్సీకి నడుమ



జరుగుతున్న విచారణ తతంగం కాస్తా ఇరు పార్టీల రాజకీయ వ్యవహారంగా మారింది. అదే ఇప్పుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేసే విషయంలో ప్రస్ఫుటమయ్యింది. లిక్కర్ స్కామ్ వ్యవహారం సాగుతున్న క్రమంలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివాదం తెరపైకి వచ్చింది. కొంత అలజడి తరువాత సద్దుమణుగుతుందనుకున్నారు. ప్రభుత్వం తీసుకుం టున్న చర్యల కారణంగా కొంతకాలం తరువాత చల్లారుతుందనుకున్నారు. కానీ, ప్రభుత్వపక్షం నుంచి, కమిషన్ నుంచి కూడా సమస్యను ఎదుర్కొనడంలో సమర్థత కానరాలేదు. పైగా విపక్షాలు, విద్యార్థుల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. జరిగిన పరీక్షలు ఎన్ని, వెల్లడయిన పరీక్షాపత్రాలు ఎన్ని వంటి లెక్కలకు మించిన సంక్షోభం ఇది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాసి, ఎంపిక కూడా అయి హతాశులయిన అభ్యర్థుల సమస్య మాత్రమే కాదు. లక్షలమందిలో అవిశ్వాసాన్ని కలిగించిన పరిణామం ఇది. దీనిపై ఆందోళనను మరింత రాజేయాలనుకున్నారో ఏమో టెన్త్ పేపర్ల లీక్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు. దీంతో బండి సంజయ్ అడ్డంగా దొరికాడని పోలీసులు చెబుతున్నారు. ఇందులో కుట్ర కోణం దాగివుందని వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. బండి సంజయ్‌కు, పేపర్ లీక్ వీరులకు మధ్య జరిగిన సంభాషణ తదితర వాట్సాప్ వ్యవహారాలన్నీ ఆయన పూసగుచ్చినట్లు చెప్పారు. నిజంగానే ఇది ద్రోహం కింద పరిగణించాల్సిందే. రాజకీయంగా దెబ్బతీసే క్రమంలో కుట్రలకు పాల్పడ్డారని చెప్పారు. మొత్తంగా ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకోవడంతో ఈ కేసులో బండి సంజయ్ అరెస్టయ్యారు. రిమాండుకూ పంపించారు. అయినా కేసులో బండి ఫోన్ సమాచారమే ముఖ్యమని కూడా సిపి రంగనాథ్ తెలిపారు. ఇప్పుడు బండి సంజయ్ ఫోన్ చుట్టూ లీకేజీ దుమారం.. ఫోన్ అడిగితే బండి ఇవ్వడంలేదని సీపీ రంగనాథే చెబుతున్నారు. ఫోన్ ఇస్తే ఏంటి.. బండి సంజయ్ ఫోన్‌లో అసలు వ్యవహారం ఇంకా దాగివుందా అన్నదే ప్రశ్న. అసలు బండి సంజయ్ ఫోన్ ఎందుకు దాస్తున్నారు.. నిర్దోషి అయితే ఫోన్ దాయాల్సిన అవసరం ఏంటి?.. ఫోన్ తెస్తే సగం ప్రశ్నలకు సమాధానాలు దొరికేవని వరంగల్ కమిషనర్ చెబుతున్నారు. సంజయ్ ఒక్కసారి ఫోనిస్తే..చాలా విషయాలు వెలుగు చూస్తాయి. ఫోన్‌కు ఎలాంటి సమాచారం వచ్చిందో.. ఎవరెవరికి ఫోన్లు చేశారో..ఎన్నిసార్లు ఫోన్ చేశారో తమకు తెలుసంటున్నారు. అయితే, బండి ఫోన్‌లో వాట్సప్ చాట్, కాల్స్‌ను రికవరీ చేస్తామంటున్నారు పోలీసులు.. పేపర్ లీకేజీ అంతా ఓ గేమ్‌ప్లాన్‌లా భావించి, నడిపిస్తున్నారని సీపీ రంగనాథ్ చెప్పారు. మొత్తంగా వ్యయహారం పరీలక్షల పేపర్ల లీకేజీ... నిరుద్యోగుల సమస్యలు..విద్యార్థులు సమస్యల నుంచి ఇరు పార్టీల సమస్యగా మారింది. ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఇలాంటి వ్యవహారాలు పెద్దవి కాబోతున్నాయి. బండి అరెస్ట్‌తో ఈ వ్యవహారం అగుతుందా ..లేక మరింత వేగంగా బిజెపి స్పందిస్తుందా అన్నది చూడాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సైతాన్

గుడ్ ఫ్రైడే సందర్భముగా చర్చ్ దగ్గర పిల్లల నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

నాటకం ప్రారంభమైంది. ఫాదర్ వేషంలో నున్న బాలుడు అద్భుతాలు చేస్తున్నాడు.



కాళ్ళు లేని వ్యక్తిలా ఒక అబ్బాయి వస్తే, ఫాదర్ అతనిపై ప్రేమగా నిమరాగానే " అయ్యా నా కు మరోజన్మ ఇచ్చావా" అంటూ అతని కాళ్లపై పడి బోరుమని విలపిస్తుంటే, ప్రేమగా లేపాడు .కుంటుకుంటూ వచ్చిన ఆ అబ్బాయి జింకలా వేగంగా వెళ్ళాడు.

తల్లి తండ్రులు వేషంలో ఇద్దరు చిన్నారులు ఒక పిల్లవాడిని మెల్లగా నడిపించుకొంటూ వచ్చారు .

"అయ్యా మా అబ్బాయి పీటర్ కళ్ళు కనబడటంలేదు ఎంతోమంది వైద్యులను సంప్రదించాము నయం కాలేదు .మీరే కాపాడాలి "అన్నారు.

ఫాదర్ ఆ అబ్బాయి వైపు పరీక్షగా చూసి "ఈ అబ్బాయికి వెంటనే కంటి చూపు రాదు " అన్నారు.

"అదేమిటి ఫాదర్, మీరు మహిమ కల వారని అందరూ చెబుతున్నారు. ఇంతకు ముందు కాళ్ళు లేని వాడిని మీ స్పర్శతో వెంటనే నడిచేలా చేశారు. మా అబ్బాయికి మాత్రం ఇలా చెప్పడం బాధగా వుంది "

"మీ అబ్బాయి పీటర్ మీ మాట విననందువలన కంటి చూపు పోయిందని తెలుసా "అన్నాడు ఫాదర్

"తెలుసు ఫాదర్, సెల్ ఫోన్ చూస్తే కంటి చూపు దెబ్బ తింటుందని ఎన్ని సార్లు చెప్పినా వినకుండా ఇరవై నాలుగు గంటలు చూడటం వలన చూడటం వలన కంటి చూపు దెబ్బ తినింది. మీరనుకొంటే తెప్పించవచ్చు వచ్చు ఫాదర్ "అంటూ వేడుకొన్నారు

"మీ అబ్బాయిలో ఇంకా మార్పు రాలేదు. చూపు వస్తే మరలా సెల్ ఫోన్ చూడాలన్న కోరికతో వున్నాడు. ఇప్పుడు చూపు తెప్పించినా, మరలా సెల్ ఫోన్ చూస్తాడు. మరికొంత కాలనానికి చూపు పోతుంది. అబ్బాయిలో మానసికంగా మార్పు కలిగిన రోజు తప్పకుండా చూపు వస్తుంది "

"ఒరే పీటర్ ,కళ్ళు వచ్చాక సెల్ ఫోన్ చూడనని గట్టిగా చెప్పారా నీకు చూపు వస్తుంది "తండ్రి వేషంలో వున్న బాలుడు అన్నాడు

"నాన్నా, చూపు వచ్చాక సెల్ ఫోన్ చూడకుండా ఎలా ఉండగలను " అబ్బాయి కోపంగా అన్నాడు

"సెల్ ఫోన్ అనేది ఒక పెద్ద సైతాన్ వంటిది .అది అంత తొందరగా వెళ్ళదు. అబ్బాయిలో పూర్తిగా మార్పు రావడానికి ఇంకొంత కాలం అవుతుంది. మార్పు వచ్చాక ఇక్కడకు రండి తప్పకుండా చూపు వచ్చేలా చేస్తాను. " అన్నాడు ఫాదర్.

"ఒరే పీటర్ ,ఆ సెల్ ఫోన్ సైతాన్ నీ మనసులోనుంచి ఎప్పుడు పోతుందిరా" అంటూ తల్లితండ్రుల పాత్రలోనున్న చిన్నారులు గట్టిగా ఏడుస్తూ వెళ్తుంతే తెర పడుతుంది .

నాటకం చూసిన అందరూ సంతోషంతో చప్పట్లు కొట్టారు.

– ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి, 09787446026

# రాజయ్య చిత్రాలు... సజీవ రూపాలు

## ఏప్రిల్ 7...కాపు రాజయ్య జయంతి

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య ( ఏప్రిల్ 7, 1925 – ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య



ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు. దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనంతో ముడివడి ఉన్నవే.

చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం.

కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా



పొందారు. 1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు.

నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాలలో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణప్రతిష్ట చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు.

రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్ధమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు.

గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# అందరికీ ఆరోగ్యం

## -ప్రపంచ ఆరోగ్యసంస్థ కృషి ఎంతో గొప్పది

వివిధ దేశాల దౌత్యవేత్తలు సాన్‌ఫ్రాన్సిస్కోలో సమావేశమై ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినరు. ఫలితంగా 1948 ఏప్రిల్ 7 నాడు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ ఎచ్ ఓ) ఏర్పాటైంది. ఇప్పటికి డెబ్బది అయిదు సంవత్సరాల కాలం గడిచింది. ఒకసారి సింహావలోకనం చేసికొని సాధించిన ప్రజారోగ్య విజయాలను నెమరు వేసుకొంటూ, నేటి సవాళ్లను ఎదుర్కొనే ప్రేరణను పొందే అవకాశం ఇది.

**అందరికీ ఆరోగ్యం:** మనుషులంతా సమానం. అందరికీ ఆరోగ్యం ప్రాథమిక హక్కు అని సంస్థ సంవిధానంలో నొక్కి చెప్పింది. సామాజిక అంతరాలు, లింగ వయో భేదాలు, వైకల్యాలు అన్నింటికీ అతీతంగా అందరికి




ఆరోగ్యం అందటానికి కృషి చేస్తున్నది. ప్రాణాంతక వ్యాధుల అదుపు: లక్షల ప్రాణాలు హరించిన అమ్మ తల్లి వ్యాధిని (స్మాల్ పాక్స్) 1980 నాటికి సమూలంగా నిర్మూలించింది. నారి పురుగు, పోలియో వ్యాధుల నిర్మూలన కూడా జరిగినట్లే!

**మహామారుల నుంచి రక్షణ:** దశాబ్దాల కాలంగా గత్తర మొదలుకొని కోవిడ్ 19 దాకా ఎన్నో మహామారులను ఎదుర్కొనటానికి ముందు నిలిచింది. ఒక్క 2020-21 సంవత్సరంలో 87 ఆరోగ్య ఆత్యయిక పరిస్థితులకు స్పందించింది. 1969లో ఇంటర్నేషనల్ హెల్త్ రెగ్యులేషన్స్ రూపకల్పన చేసింది. 194 సభ్య దేశాల సంప్రదింపులతో విశ్వ మహామారుల అదుపు కోసం ఒప్పందం రూపకల్పన జరుగుతున్నది.

**శాంతి – ఆరోగ్యము:** యుద్ధాలు, సంక్షోభాలు సంభవించినప్పుడు సాహసోపేతంగా సేవలు అందిస్తున్నది. 1980 ల నుంచే హెల్త్ యాజ్ ఎ బ్రిడ్జ్ ఫర్ పీస్ అనే ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నది.

**ఆరోగ్య ప్రమాణాలు – మార్గదర్శక విధానాలు:** సంస్థ నిపుణులు ఆరోగ్య సమస్యల మీద శాస్త్రీయ సమాచారాన్ని అందిస్తున్నరు. ప్రజారోగ్య విధానాలు, మార్గదర్శకాలను విడుదల చేస్తున్నది సంస్థ. సభ్య దేశాలలో అవి చట్టాలుగా మారి ప్రజలను రక్షిస్తున్నయి.

**టీకాల ద్వారా వ్యాధుల నివారణ:** టీకాలు (వాక్సినేషన్) వేయించటంలో డబ్ల్యు ఎచ్ ఓ ముందుండి నడుస్తున్నది. స్మాల్ పాక్స్, పోలియో వంటి జబ్బులు ఒక గతంగా మారిపోయినయి. ప్రస్తుతం 20కి పైగా ప్రాణాంతక

### ప్రపంచ ఆరోగ్య దిన వజ్రోత్సవం: 7 ఏప్రిల్ 2023

వ్యాధులకు వాక్సిన్ ఇస్తున్నము. 2030 కల్లా ప్రపంచ దేశాలన్నీ పూర్తి అప్రమత్తతతో ఉండే విధంగా కృషి చేస్తున్నది.

**వాతావరణ సంబంధ ఆరోగ్య సవాళ్లు:** వాతావరణ మార్పు గాలి నాణ్యత, తాగు నీరు, ఆహారం, ఆవాసాలు, పారిశుధ్యం, పర్యావరణం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. 1990 లలోనే క్లైమేట్ చేంజ్ అండ్ హెల్త్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి సమస్యల అవగాహన, పరిష్కారాల దిశగా ముందంజలో ఉంది. 2021లో అలయన్స్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఆక్షన్ ఆన్ క్లైమేట్ అండ్ హెల్త్ (అటాచ్) ద్వారా సభ్య దేశాలలో అనువైన వాతావరణం, ఆరోగ్య వ్యవస్థల కోసం కృషి చేస్తున్నది.

**తల్లీ పిల్లల రక్షణ:** సమీకృత మాతా శిశు వ్యాధి నిర్వహణ కార్యక్రమం ద్వారా 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మాతా శిశు మరణాలు సగానికి సగం తగ్గిపోయినయి.

**ఆరోగ్య కార్యకర్తల పట్ల శ్రద్ధ:** ఆరోగ్య వృత్తి నిపుణులకు, ఆక్సిలియరీ నర్స్ మిడ్వైఫ్ లకు తమ పనితనం మెరుగు పరుచుకొనుటకు, వృత్తిపర అపాయాల నుంచి రక్షణ కోసం శిక్షణ ఇస్తున్నది.

**అసంక్రామిక వ్యాధులు – మానసిక ఆరోగ్యం:** ప్రపంచ వ్యాప్త మరణాలలో 74 శాతం మధుమేహం, క్యాన్సర్, పక్షవాతం, ప్రమాదాలు వంటి వాటి వల్ల సంభవిస్తున్నయి. 2000 సంవత్సరంలో అసంక్రామిక వ్యాధులు, 2001లో మానసిక ఆరోగ్యం గురించి చర్యలు ప్రారంభించింది. 2018లో గర్భాశయ ముఖ క్యాన్సర్ ఏరివేత వంటివి కొన్ని ఉదాహరణలు.

**యాంటి మైక్రోబియల్ నిరోధకత:** ఈ విషయమై 2015లో విశ్వవ్యాప్త కార్యాచరణ ప్రణాళిక అభివృద్ధి చేసింది. ఇందుకోసం 2022లో ఫూడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, యునైటెడ్ నేషన్స్ ఎకనమిక్ ప్రోగ్రామ్, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ అనిమల్ హెల్త్ సంస్థలతో కలిసి వన్ హెల్త్ అలయన్స్ ఏర్పాటు చేసింది.

**శాస్త్ర విజ్ఞానము – నూతన ఆవిష్కరణలు:** 1972లో మానవ పునరుత్పత్తి, 1975లో ఉష్ణమండల వ్యాధుల గురించి పరిశోధనా కార్యక్రమాలు నెలకొల్పింది. అన్ని ప్రజారోగ్య క్షేత్రాలలో పరిశోధన కోసం కొత్తగా సైన్స్ డివిజన్ ఏర్పాటు చేసింది. 2021లో సలహా సంప్రదింపుల కోసం ప్రపంచంలోని అగ్ర శ్రేణి శాస్త్రవేత్తలతో సైన్స్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసింది.

అధునాతన విధానాలను, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రపంచ ఆరోగ్యాన్ని మెరుగు పరచటానికి నిరంతరం కృషి చేస్తున్నది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఈ వజ్రోత్సవ సమయంలో సంస్థ సాధించిన విజయాలను మననం చేసుకొని ముందుకు సాగటం మన కర్తవ్యం.



-డాక్టర్ రాపోలు సత్యనారాయణ
9440163211
(వ్యాసకర్త ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు)

# ఔట్ సోర్సింగ్.. అనర్థదాయకం!

నేటిబూర్జువా సమాజం ఒక బానిసత్వపు 'వృత్తి వ్యవస్థను' సృష్టించింది. అదే 'ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్టీకరణ'. నేడు అమలవుతున్న ఈ విధానం ద్వారా ఉపాధి పొందిన వారు జీవితాంతం అదే పనికి పరిమితమై ఎలాంటి పదోన్నతులూ, ఉపాధి భద్రతా లేకుండా ఊడిగం చేస్తున్నారు. యాజమాన్యాలకు చీకూచింతా లేకుండా కావలసిన పని మధ్యవర్తుల ద్వారా తక్కువ ఖర్చుకే జరుగుతుండటంతో ఈ వ్యవస్థ రోజురోజుకూ వేళ్లూనుకుంటోంది. ఒక కులానికి, ఒక పరిమితమైన వృత్తిని మాత్రమే నిర్దేశించి మిగతావాళ్ళకి సహాయపడే వృత్తిలా చేయడం, తద్వారా వారిలో ఎలాంటి పురోభివృద్ధీ లేకపోవడంతో అంబేద్కర్ కుల వ్యవస్థను వ్యతిరేకించారు. ఒక కులంపై విధించిన వృత్తిపరమైన నిషేధాల వల్ల అనేకమంది చదువుకు నోచుకోక ఎన్ని తెలివితేటలున్నా వంశపారంపర్య వృత్తినే చేపట్టి, పేదరికంలో మగ్గి అంతరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పని చేయించుకునే ప్రధాన యజమానితో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేకపోవడంతో సదరు యజమానిని ఎలాంటి డిమాండ్లు, నష్టపరిహారం లేదా సౌకర్యాల పెంపుదలను కోరే అవకాశం వారికి చట్టరీత్యా లేదు. ఉద్యోగులను నియమించిన కాంట్రాక్టరు కమిషన్ తీసుకుంటాడు గానీ ఉద్యోగికి పని ప్రదేశాల్లో జరుగుతున్న దోపిడీతో తనకు సంబంధమే లేదంటాడు. అటు కాంట్రాక్టరు, ఇటు సంస్థ... ఎవ్వరితోనూ చట్టపరమైన చుట్టరికంలేని ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఒక బానిసత్వానికి ఉదాహరణ. ప్రభుత్వంలో నాలుగవ తరగతి ఉద్యోగుల నియామకాలు జరపకపోవడం వల్ల ఎన్ని విద్యార్హతలు, నైపుణ్యం ఉన్నా జీవితాంతం ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగానే ఎలాంటి పురోగతి లేకుండా ఉండాలి. గతంలో ప్రభుత్వ శాఖల్లో లేదా ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగవ తరగతి ఉపాధిలో నియామకాలు పొందినవారు తమ విద్యార్హతలు, అనుభవం ఆధారంగా పదోన్నతులు పొంది పదవీ విరమణ నాటికి మెరుగైన స్థాయికి చేరుకునేవారు. ఒక ప్రభుత్వరంగ సంస్థలో అటెండర్‌గా జీవితాన్ని మొదలుపెట్టిన వ్యక్తి, తాను ఎదుగుతున్న కొద్దీ, తన పిల్లలను మంచి చదువులు చదివించి, వారు మెరుగైన స్థాయిలో స్థిరపడేలా చేయగలడు. ఒక కాంట్రాక్టు ఉద్యోగి ఇలా చేయడం అసాధ్యం. ప్రభుత్వ రంగాల్లో నాలుగో తరగతి ఉద్యోగుల నియామకాలు చేపడితే వారు ప్రమోషన్లు పొంది, తాము పొందిన పదవికి న్యాయం చేయలేరని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. అలాంటప్పుడు పదోన్నతులకు అర్హతలను, అనుభవాన్ని మార్పు చేసుకోవాలి కానీ పూర్తిగా ప్రమోషన్లే వద్దంటే ఎలా? నిజానికి ఉన్నత పదవులు పొందే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులందరిలోనూ ఒకే స్థాయి నైపుణ్యం ఉండదు, అలాగని వారికి ప్రమోషన్లు నిరాకరిస్తున్నారా? నూతన ఆర్థిక విధానాల ఫలితంగా ఔట్ సోర్సింగ్ ద్వారా నియామకాలు మొదలయ్యాయి. మొదట్లో దీని ప్రభావం అంత కనిపించలేదు. అయితే రానురాను ఈ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల సంఖ్య, అందులో పని చేసే వ్యక్తుల సంఖ్య పెరిగిపోతున్నది. పర్మనెంట్ నియామకాలు లేకపోవడం, చదువుకు తగిన ఉపాధి దొరకకపోవడంతో బాగా చదువుకున్నవారు కూడా వాచ్‌మన్లుగా, అటెండర్లుగా చేరుతున్నారు. ఇక్కడ దీర్ఘకాలికంగా నష్టం చేసే రెండు మూడు అంశాలను పరిశీలించాలి. ఒకటి– కాంట్రాక్ట్ ద్వారా పనిచేస్తున్న వ్యక్తులందరికీ కేవలం రెండు మూడేళ్ల కన్నా ఎక్కువకాలం స్థిరమైన ఉపాధి లేక జీవితంలో అనిశ్చితి వెంటాడుతూ ఉంటుందిబీ రెండు– కాంట్రాక్టర్ మారినప్పుడు వేతనాలు పెరగొచ్చు లేదా తగ్గవచ్చు, ఉపాధి కొనసాగవచ్చు లేదా మరో కొత్త ఉపాధి వెతుక్కోవలసిన అవసరం ఏర్పడవచ్చుబీ మూడు– ఎంత నైపుణ్యం, విద్యార్హతలు, అనుభవం ఉన్నా ప్రమోషన్లు పొందే అవకాశం లేదు. అందుచేత ఈ ఔట్ సోర్సింగ్ విధానం, కుల వ్యవస్థను మించిన ప్రమాదానికి దారితీస్తోంది. ఇది ప్రైవేటు రంగంలో మరి ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా విస్తరించి కంపెనీలు నేరుగా నియామకాలు చేసుకోకుండా ఔట్ సోర్సింగ్ ద్వారా కొంత పనిని మాత్రమే కాంట్రాక్టుకు ఇవ్వడం లేదా కొందరు వ్యక్తుల్ని తాత్కాలికంగా నియమించుకుంటున్నాయి. దీంతో ఉపాధిలో స్థిరత్వం లేక ఉద్యోగుల భవిష్యత్తు ప్రణాళికలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇలా దోపిడీ చేయడం, వారికెలాంటీ స్టాఫ్ రెగ్యులేషన్స్ అమలు జరగకపోవడం వల్ల జవాబుదారీతనం కూడా తక్కువే ఉంటుంది. చోరీలు జరిగిన అనేక చోట్ల వీరి పాత్ర కనిపించటం, అందరికన్నా ముందుగా వీరినే అనుమానించడం తరచూ చూస్తుంటాం. వారి ఉపాధిలోని అనిశ్చితే దీనికి కారణం. వెరసి ఒక స్థిరమైన సమాజ నిర్మాణం కాకుండా ఆటవిక న్యాయపు సమాజ నిర్మాణం వైపు మితిమీరిన ఈ ఔట్ సోర్సింగ్ ద్వారా అడుగులు పడుతున్నాయి. ఇది అనర్థదాయకం.



## కొమిరెడ్డి రాములు పేదల పక్షపాతి

### -ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**మెటుపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మాజీ ఎమ్మెల్యే, బీసీ నేత కొమిరెడ్డి రాములు పేదల పక్షపాతి అని పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన ఆయన మృతి ఈ ప్రాంతానికి తీరనిలోటని ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావుతో కలిసి




మెట్పల్లిలోని కొమిరెడ్డి నివాసంలో ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాములు నేను ఇద్దరము జగిత్యాల కోర్టులో 1975-76 ప్రాంతంలో న్యాయవాదులుగా ఒకేసారి ప్రాక్టీస్ ప్రారంభించామని, మాది 40 యేళ్ల అనుబంధమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆయన సతీమణి సరోజ, మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణతో కలిసి కొమిరెడ్డి నివాసానికి వచ్చి కొమిరెడ్డి రాములు భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమిరెడ్డి రాములు తన రాజకీయ గురువని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆవేధన వ్యక్తం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ జెడ్పీచైర్పర్సన్ తుల ఉమా - రాజేందర్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, రామగుండం పోలీస్ కమీషనర్ రమారాజేశ్వరీ, మెట్పల్లి డీఎస్పీ రవీందర్ రెడ్డిలు మెట్పల్లిలోని కోమిరెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జగిత్యాలలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

**జగిత్యాల ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** జగిత్యాలలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఇది ఇలా ఉండగా బ్రాహ్మణ వాడ హరిహరాలయంలో అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రుద్ర, మన్యు సూక్తం హెూమం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వైదిక క్రతువులు పాలెపు వెంకటేశ్వర శర్మ ,సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మలు నిర్వహించారు. సాయంత్రం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం కొనసాగింది. అదే విధంగా మంచినీళ్ళ భావి వద్ద



గల స్వయంభు గుండు ఆంజనేయస్వామి వద్ద హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష పరులు బ్రాహ్మి ముహూర్తంలో హనుమంతునికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భజనలతో ఆలయ ప్రాంతం అంతా మార్మోగింది .అరవింద్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మార్కండేయ మందిరంలో, విశ్వేశ్వరాలయంలో ,కూరగాయల మార్కెట్ లోని శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేశారు .ఆలయాల్లో సాంప్రదాయబద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు.

# ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్

డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 15న "ఓబీసీలకు డా॥ బి.ఆర్. అంబేద్కర్ కాంట్రిబ్యూషన్" అనే అంశంపై డా॥ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ హైదరాబాద్‌లో ప్రసంగించాలని కోరడం నా బాధ్యతను పెంచింది. అతి తక్కువ సమయం ఇచ్చారు. 74 యేళ్ళ వయస్సులో మొత్తం చరిత్రను, అంబేద్కర్ రచనలను, ఇతర గ్రంథాలను పునరధ్యయనం చేయడం చాలా కష్టమైన పని. వీలైనంత మేరకు మళ్లీ పుస్తకాలు అధ్యయనం చేస్తూ, పలు రాష్ట్రాల బీసీ కమిషన్‌ల నివేధికల ఆధారంతో, జ్ఞాప కాలతో, పలువురితో జరిపిన సంభాషణలతో ఇలా రూపొందిం చడం జరిగింది.

### 1. భారతదేశంలో ప్రధాన సమస్య

భారతదేశంలో కొన్ని శతాబ్దాలుగా వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ, కర్మ, ఆత్మ, పునర్జన్మల సిద్ధాంతాలు రాజరిక, భూస్వామ్య సంస్కృతి, సామాజిక జీవనాన్ని నిర్దేశిస్తున్నాయి. శ్రమజీవులను, పనిచేసే వారిని, సంపద సృష్టించేవారిని, కులవృత్తులను, తక్కువచేసి పనిచేయకుండా కూర్చుని తినేవారిని గొప్పవారనే నీచ సంస్కృతి కొనసాగుతూ వస్తున్నది. దానినే హిందూ సంస్కృతి, బ్రాహ్మణీయ సంస్కృతి, వర్ణాధిక్య సంస్కృతి అని పిలుస్తారు.

వర్ణ, కుల వ్యవస్థలు, పితృస్వామిక భావజాలం, రాజరిక, భూస్వామ్య వ్యవస్థల, అసమానతల సంస్కృతి, నిరంతరం శ్రమిస్తూ, మానవ సంపదను, సమాజ సంపదను సృష్టిస్తూ, పెంచి పోషిస్తున్న సమాజానికి మూల స్తంభాలైన స్త్రీలను, శూద్రులను, అతిశూద్రులను బానిసలుగా, సేవకులుగా, రెండవ శ్రేణి మానవులుగా అణచి వేసింది. ఎలాంటి ఆస్థి సంపద కూడబెట్టుకోకూడదని, విద్యను అభ్యసించకూడదని అవమానాలకు, పీడనకు, ఆత్మన్యూనతకు గురిచేసింది.

కులం ఒక ఆర్థిక వ్యవస్థ, ఒక సాంస్కృతిక వ్యవస్థ, ఒక సామాజిక వ్యవస్థ, ఒక విలువల వ్యవస్థ, కులం కొందరికి ఆయాచిత పెట్టుబడిగా కొనసాగుతున్నది. మానవ సంబంధాలను, అవమానాలతో కూడిన అసమానతలను సహజం అనుకునేవిధంగా, సామాజిక శాస్త్రాలను, సంస్కృతిని ముందుకు తెచ్చింది.

కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థ మనుషుల మధ్య అసమానతలను, ఆర్థిక దోపిడీని, సాసంస్కృతిక దోపిడీని శాశ్వతం చేస్తూ, అణచివేతని సజావుగా సాగడానికి కొందరి ఆధిపత్యాన్ని, సుఖాలను నిరంతరం కొనసాగించ డానికి పునాదులు వేసింది. మనుధర్మం, మనుస్మృతి వంటి గ్రంథాలు, పురాణాలు, ఇతిహాసాలు, భగవద్గీత, రామాయణం, మమాభారతం ఈ అసమానతల వివక్షతలు, అణచి వేతలను, వెలివేతలను, దోపిడీని స్థిరపరిచే సంస్కృతిని స్థిరపరుస్తూ వస్తున్నది. ఆర్యులు త్రైవర్ణికులు అని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య అనే మూడు వర్ణాలకు శూద్రులు సేవ చేయడమే వారి జీవిత పరమార్థం అని సిద్ధాంతీకరించారు. శూద్రులు, అతిశూద్రులు ఈ మూడు వర్ణాలకు జీవితాలను అంకితం చేసి, త్యాగాలు చేసి శతాబ్దాలుగా



అణగారిపోయారు. శూద్రులు, అతిశూద్రులు శతాబ్దాలుగా ఈ దేశ సంపద సృష్టికర్తలు. సమస్థ సంపదలు సృష్టికర్తలయిన శూద్రులను, అతిశూద్రులను సామాజిక వ్యవస్థలో అట్టడుగు వర్గాలవారీగా కిందికి తోశారు. ఈ అన్ని అసమానతలను, వివక్షతలను, సంస్కృతిని, ఆర్థిక దోపిడీని, ఆత్మన్యూనతను కలిగించే వర్ణ, కుల వ్యవస్థల సిద్ధాంతాలను, మనుస్మృతిని, కర్మ, పునర్జన్మ సిద్ధాంతాల కర్మకాండను, సంస్కృతిని, ఆధిపత్యాలను వ్యతిరేకిస్తూ నూతన ఆధునిక మానవుని ఆవిర్భావం కోసం డా॥ బి.ఆర్. అంబేద్కర్ తన జీవితమంతా కృషి చేశారు.

"రెవల్యూషన్, కౌంటర్ రెవల్యూషన్" (విప్లవం ప్రతిఘాతక విప్లవం) అనే సిద్ధాంత వ్యాసంలో చరిత్ర పొడవునా సాగిన దుర్మార్గ వ్యవస్థను ఎప్పటికప్పుడు జరిగిన తిరుగుబాట్లను డా॥ బి.ఆర్. అంబేద్కర్ సోదాహరణంగా వివరించారు. కరుడుకట్టిన వర్ణ కుల వ్యవస్థలు, బ్రాహ్మణీయ హిందూ సమాజం ఇతర దేశాలనుండి వలసలు, ముస్లింల, క్రైస్తవుల ప్రవేశం, దాడులు, దండయాత్రలు, రాజ్యాల ఏర్పాటు జరిగి ఆధిపత్యంలోకి వచ్చినప్పుడే సంస్కరణలు, మార్పులు చేర్పులు జరుగుతూ వచ్చాయి. మహమ్మదీయులు భారతదేశంలో దండయాత్రలతో రాజ్యాలు ఏలినప్పుడు తనను తాను కాపాడుకోవడం కోసం హిందూ సమాజం తనను తాను సంస్కరించు కోవడానికి ప్రయత్నించింది. శూద్రులు, అతిశూద్రులు ఇస్లాంలోని, బౌద్ధంలోని సామాజిక సమానత్వాన్ని స్ఫూర్తిగా తీసు కొని భక్తి ఉద్యమాల రూపంలో విప్లవించారు. హిందూ ముస్లింల సఖ్యత కోసం కృషి చేశారు. బ్రాహ్మణీయ భక్తి ఉద్యమాలు, దేవాలయాలను, నదులను, క్షేత్రాలను పుణ్యస్థలాలుగా పూజించాలని ప్రచారం చేశాయి. దేవాలయాలలో ప్రజలనుంచి, రాజులనుంచి సంపద సేకరించి దాచుకున్నారు. ధర్మం పేరిట సేకరించి దాచుకున్న సంపద సోమనాథ్ దేవాలయంలో, అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో వేలకోట్ల సంపద పోగుపడిన విషయం చరిత్ర ప్రసిద్ధం. చరిత్ర పొడవునా దేవాలయాల ద్వారా సంపద దోపిడీ ఎలా సాగిందో వి.జె.ఆర్. నారగోని సోదాహరణంగా వివరించారు.

శూద్ర అతిశూద్ర భక్తి ఉద్యమాలు మనిషిని, మానవత్వాన్ని, సమానత్వాన్ని, మానవీయ సంబంధాలను, విలువలను ప్రచారం చేశాయి. దేవాలయాలు, నదులు, క్షేత్రాలు, వాటి పర్యటనలను వ్యతిరేకిస్తూ, మానవ సేవే, మాధవ సేవ అని, మనిషిని గౌరవించాలని, చేతివృత్తులను, కులవృత్తులను, వ్యవసాయాన్ని గౌరవించాలని, ఆత్మ గౌరవాన్ని, శూద్రులు, అతిశూద్రుల్లో ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తూ భక్తి ఉద్యమాల రూపంలో ప్రచారం చేశారు. అందువల్ల ఏకకాలంలో సాగిన భక్తి ఉద్యమాలు రెండూ ఒకటి కావు. ఒకటి బ్రాహ్మణీయ భక్తి ఉద్యమాలు. మరొకటి శూద్ర, అతిశూద్రులను సమృద్ధంగా గౌరవించే భక్తి ఉద్యమాలు. అలా కృషి చేసిన కబీర్‌దాస్‌ను, డా॥ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక విప్లవకారుడిగా కీర్తించారు. 1946లో రాసిన 'హూ ఆర్ శూద్రాస్' అనే పుస్తకాన్ని బుద్ధుడు, కబీర్‌దాస్, మహాత్మా జ్యోతిబా ఫూలేలు సామాజిక విప్లవకారులని వారికి అంకితం ఇచ్చాడు.

### 2. బ్రాహ్మణిజానికి అనేక రూపాలు, అనేక సిద్ధాంతాలు

1916లో ఒక బ్రాహ్మణుడికి చెప్రాసి (అటెండర్/ప్యూను) ఉద్యోగం ఇవ్వకుండా శూద్రులకు ఇవ్వడంవల్ల మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రం కావాలని కోస్తాంధ్ర బ్రాహ్మణులు ఆంధ్రా ఉద్యమంలో ఉద్యమంతో ముందుకు వచ్చారు. 1921లో అఖిల భారత కాంగ్రెసు పార్టీ కాకినాడ మహాసభల్లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడానికి తీర్మానించింది. ఇలా శూద్ర, అతిశూద్ర సమస్య ఉద్యోగాల కల్పన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా కోస్తా ఆంధ్రా బ్రాహ్మణులు శూద్రులకు, అతిశూద్రులకు పెద్దపీట వేస్తున్న జస్టిస్ పార్టీకి వ్యతిరేకంగా, పెరియార్ రామస్వామి నాయకర్ ద్రవిడ నాన్ బ్రాహ్మిణ్ ఉద్యమానికి వ్యతిరేకంగా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొని వచ్చారు.

(ఇంకా ఉంది)



- బి ఎస్ రాములు
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
8331966987





## జగిత్యాలలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

**జగిత్యాల ఏప్రిల్ 6 (ప్రజా మంటలు):** జగిత్యాలలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఇది ఇలా ఉండగా బ్రాహ్మణ వాడ హరిహరాలయంలో అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రుద్ర, మన్యు సూక్తం హెూమం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వైదిక క్రతువులు పాలెపు వెంకటేశ్వర శర్మ ,సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మలు నిర్వహించారు .సాయంత్రం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం కొనసాగింది. అదేవిధంగా మంచినీళ్ళ భావివద్ద గల స్వయంభు గుండు ఆంజనేయస్వామి వద్ద హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష పరులు బ్రాహ్మి ముహూర్తంలో హనుమంతునికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భజనలతో ఆలయ ప్రాంతం అంతా మార్మోగింది .అరవింద్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మార్కండేయ మందిరంలో, విశ్వేశ్వరాలయంలో, కూరగాయల మార్కెట్‌లోని శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేశారు .ఆలయాల్లో సాంప్రదాయబద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు.



# నిజమైన మానవసంబంధాల చిట్టా

### కోల్పోతున్న సామాన్యుల అస్తిత్వానికి ప్రతీక బలగం

### భూమిపుత్రుల సంస్కృతిని చూపితే తట్టుకోలేని సమాజం

(నిన్నటి సంచిక తరువాయి)

నువ్వు పుట్టిన కులం నిషిద్ధం అయిన చోట, నువ్వు పెరిగిన ప్రాంతం పాప పంకిలం అయిన చోట, నువ్వెన్నుకున్న సహచరి అంతరం అయిన చోట. అసమ విలువల తూకంలో నీ లింగబేధం అబేధ్యం అయిన చోట, గర్వం, గౌరవం, మదం, అహంకారం, అసహనం సర్వవ్యాప్తం అయిన చోట, బలగం లాంటి సినిమాకి చోటెక్కడ ఆ సంస్కృతులకు స్థానం ఎక్కడ ? సినిమా అంటే బ్రతుకు. సినిమా అంటే మనసు. ఒక గావురం . అత్తలతో సయ్యాటలు మరదళ్లలో మదపుమాటలు కాదు. బ్రతుకు అంటే నిజమైన మానవ సంబంధాలు కావాలి అంటే బలగంలోనే దొరుకుతాయి.

సినిమా ఇంత పాప పంకిలం అవడానికి కారణం ఏమిటి ? ఎక్కడ ఉన్నాయి ఈ మూలాలు ? ఒక కుటుంబం మానం గౌరవం మర్యాద వీటిని పెంచి పోషిస్తున్నది ఆడవాళ్లే. వాళ్ళ శరీరాలలో రెండుకాళ్ళ మధ్యలో, పై ఎదలలో , మొహంలో , మాటలో బద్రపరుస్తున్నారు. పైవి ఏవీ చెడిపోవద్దు ఆచారాలు ఇలానే ఉండాలి అని సమాజం అంటుంది. ప్రాణం అయినా పోవచ్చు కానీ మానం మాత్రం పోవడానికి వీలు లేదు" ఇదీ వర్తమాన తెలుగు సినిమా సిస్మోగ్రాఫ్. తెర మీద ఏ ప్రాంతం, ఏ కులం, ఏ కుటుంబం, ఊరేగాలో ఒక విలువను స్తిరీకరించింది. మన పుత్ర సంతానాలు,పరమ పంకిలం అయిన పరాయి ఆడబిడ్డల మీద మన విక్రుతాన్నీ, వాచాలత్వాన్నీ, నైచ్యాన్నీ ప్రదర్శన చేస్తూ వూరేగాలి, మన ఇంటి ఆడబిడ్డలు పరమ పవిత్రంగా గడప దాటకుండా విలువల మీద ప్రసంగాలు ఇవ్వాలి. తెలుగు సినిమా దశాబ్దాలుగా ఇవే విలువలను ప్రోది చేసింది. ఈ తప్పుడు సూత్రీకరణలే తెనుగు తెరను యేలుతున్నాయి. కులాలను,ప్రాంతాలను వీరత్వానికి, అజ్ఞానానికి , హంతకులకు చిరునామా గా స్తిరీకరిస్తూ ఇంతకాలం వలసవాద చరిత్రకారులే చేశారు. వలసవాద చరిత్రను పూర్వపక్షం చేసే ప్రయత్నాలు మొదలైనాయి కానీ తెలుగు సినిమా చేస్తోన్న వికృత విలువలను తిరగరాసే పని ఇంకా మొదలు కావాల్సే ఉంది. ఈ ప్రపంచం లో సుఖపడ్డ ఏ రెండు కుటుంబాలూ కష్టపడ్డ రెండు ఏ కుటుంబాలూ ఒకేలా ఉండవు అంటాడు. అదే నిజమైతే బలగం ఆవాదన ని నిర్ద్వందంగా కొట్టేసుద్ది. ఎందుకంటె బలగం సినిమాలో లేని కష్ట సుఖాలు అరుదనే చెప్పొచ్చు.

వందేళ్ళ తెలుగు సినిమా ఒక మూసను తయారుచేసి పోయింది. ఎవరన్నా ఆ మూసదాటి బయటకు వస్తే కస్టాలు మొదలయినట్టే. రెండున్నర రూపాయల గొడవ ముదిరి కొమ్మద్ది లో వందలాది మందిని కర్కశంగా చంపుకున్న మొండి కత్తి రక్తపు మరకల చరిత్రను, కత్తి విదిల్చిన చేతి సాహసాన్నీ వేన్నోళ్ల పొగిడాము. ఇంత విక్రుతాన్ని చూసిన నాకు ఈ గందరగోళాన్ని ఏ మేథో చట్రం వెలుగులో చూడాలో అర్థం కావడం లేదు. కానీ డి కాలనైజింగ్ ది మైండ్ అనే ఒక మేథోసూత్రీకరణ జరిగినట్టే డి ఆంధ్రైజింగ్ సినిమా ఇప్పుడు తక్షణ అవసరం ఉంది. లేకుంటే మీరు ఇచ్చే విలువలు సంస్కారాలు వికటించి బలగం లాంటి సినిమాలో పాప ప్రక్షాళన చేసుకుంటోండు ఆధునిక వీక్షకుడు.

శతాబ్దాలుగా భూస్వామ్య పదఘట్టనల మధ్య నలిగిన తెలంగాణ సీమాంధ్ర పాలనలో మరిన్ని గాయాల పాలు అయ్యింది. భాష యాస పేరుతో కొనసాగిన అవమానాలను చవిచూసింది. వలసపాలన కాలంలో రెండు వందల ఏళ్ళకింద కాటన్ వితరణ మూలంగా నిర్మించిన దవళేస్వరం ప్రాజెక్ట్ ఫలాలు నేరుగా మద్రాస్ సినిమా రంగానికి పెట్టుబడిగా మారాయి. ఆ అదనపు విలువ నాడు సినిమా రంగం లోకి మళ్ళించ బడి స్టూడియో ల నిర్మాణం, సినిమా హాళ్ళ నిర్మాణం, పంపిణీ తదితర వ్యాపకాలలో విస్తరించిన ఆధిపత్య సాంస్కృతిక ధోరణి తమ సంపదతో ప్రింట్ ఎలక్ట్రానిక మాధ్యమాల లోకి విస్తరించి తెలంగాణా భాషను యాసను కించ పరచింది.

ఆ దశలో తొలి ప్రయత్నం 'చిల్లర దేవుల్లు' తర్వాత మాభూమి. ఆ సినిమా మొదలు పెట్టె కాలం నాటికి దేశం నియంతృత్వం వెర్రితలలు వేసిన అత్యయక స్థితినీ చూసింది. ఆ అనుభవాల నేపథ్యం లో రాజకీయ అనిశ్చితి మరొక సాయుధ పోరాటం దిశగా సాగుతున్న దశలో కవులు కళాకారులు వృత్తి విప్లవకారులు కలగంటున్న మరొక నూతన ప్రపంచానికి ఒక దారి ఇచ్చిన సినిమా మా భూమి . ఆ సినిమా విడుదల అయ్యాక గ్రామాల నుండి బస్సులు, ఎడ్ల బండ్లు కట్టుకుని నగరానికి సినిమా చూడడానికి వచ్చారు అని విన్నా గడిచిన వారం రోజులుగా బలగం సినిమా గ్రామ రచ్చబండల దగ్గర ఊరంతా కలిసి చూస్తున్నారు.

అదొక సామూహిక దుఃఖసాగరం. ఎందుకు ఇంతమంది అ సినిమా చూడడానికి ఇష్టపడుతున్నారు ? చిన్న బడ్జెట్ సినిమా అయినా ఎందుకు ఆ సినిమాని బీద బిక్కీ జనం సొంతం చేసుకున్నరు? ఒక ప్రాంత బలాలు బలహీనతలు కోపతాపాలు, కపటంలేని ప్రేమలు, కల్మషం ఎరగని రచ్చబండ ముచ్చట్లు అత్యంత సహజంగా చూపబడ్డాయి.





ఈ విజయం ఒక వైపు అయితే సినిమా మూడనమ్మకాల చుట్టూ తిని తాగడం చుట్టూ ఆకరికి నల్లి బొక్క దగ్గర ఇచ్చక పోయే బందాలు అని ఎద్దేవా చేస్తున్నారు. నిజమే తెలంగాణ ప్రజల భావోద్వేగాలు కొలిసే సిస్మోగ్రాఫ్ ఇంకా కనిపెట్టాల్సే ఉంది. భాషను యాసను, నిధులను, గద్దల్లా తన్నుకు పోతున్నారు అనే కదా వేలాది మంది అగ్గై మండింది. తెలంగాణ అమాయయకపు బ్రతుకే కాదు. అది బొగ్గు పొరలను మండించింది. కథనాన కవాతై నిలబడ్డది. ప్రత్యామ్నాయ పోరాటాలకు వేదిక అయ్యింది కదా. అంతటి ధీరత్వం ఉన్న చోట మర్యాద లోపిస్తే దశాబ్దాలు గడిచినా కూడా ఆ అవమాన పొరలు మాయం అవవు అని నిరూపించిన సినిమా బలగం. పండగ దగ్గర మొదలైన లొల్లి పెళ్లి దగ్గర మొదలైన రడం చావులో ఎకమవుతది అని నిరూపించిన సినిమా బలగం. సినిమా ప్రజల భావోద్వేగాలను కదిలించాలి కానీ కంటిచూపుతో గాలిలో కార్లూ బస్సులూ యెగిరి పడడం కాదని చెప్పిన ప్రయత్నం బలగం. సినిమా అంటే రెండున్నర జిల్లాల మూడున్న కులాల టెంప్లెట్ కాదని గుద్దులాటలూ మల్లయుద్ధాలూ కక్ష కార్పణ్యాలూ లేకుండా రక్తం బొట్టు చిందించకుండా కూడా రెండున్నర గంటలు కూకోబెట్టే బలం తెలంగాణ సినిమా కు ఉందని నిరూపించిన సినిమా.

ఇందులో లోపాలు ఉన్నాయి. అప్పులు తీరితే చాలు ఎవరిని అన్నా చేసుకుంటాను అనే మనవడు. తన మాట మాత్రమె నెగ్గాలి అనే పెద్దకొడుకు, ఆడవాళ్ళ పైన చేయిచేసుకునే పితృస్వామిక పీడన. పిట్ట ముట్టకుంటే వూరు నుంచి వెలి వేస్తాం అనే గ్రామ పెత్తందారీ తనపు మూడత్వం. అవన్నీ ఆక్షేపణ అంశాలే కానీ చావు బతక గోరతది. పోయిన కొమరయ్య బలగం ఒక సంక్లిష్టమైన సంబంధాల సమాహారం. ఉపాది లేక సూరత్ పోయిన కొడుకు. కొమరయ్య సమాధి పొలం మధ్యలో కడితే భూమి ఎవరూ కొనరు అని అడ్డు తగిలిన చిన్న కొడుకు కోడలు. కొమరయ్య అనని మాటని తన అప్పుల అవసరానికి మార్చుకున్న మనవడు. ఇరవయ్యేళ్ళు దూరం అయినా తమ బార్య పుట్టింటి వాళ్ళను కలవకుండా చేసిన అల్లుని ఐశ్వర్యం. ఇలాంటి అనేక ఆర్థిక అంశాలు కూడా సినిమాలో అంతర్లీనంగా ఉన్నాయి. కొమరయ్య కొడుకు మూడోద్దుల నాడు నాలుగు మేకలు కొస్తే, ఐదొద్దుల నాడు అల్లుడు కోసిన పది మేకలు ఇవన్నీ ఇవన్నీ పంతాలు తప్ప కొమరయ్య మీద ప్రేమ మాత్రం కాదు.

ప్రతి ప్రాంతానికీ ఆ ప్రాంత ప్రాణం అక్కడి ప్రజల కళారూపాల్లో ఉంటది. ఈ సినిమా బలం ఇక్కడ వందల ఏళ్ళుగా ప్రజల జీవితాల్లో భాగం అయిన చిందు డక్కలి, బేడ బుడగ జంగాల, శారద కాండ్ల మౌఖిక గాథలు. ఆ మౌకిక కథనాల సారం ఒడిసిపట్టుకున్నాడు కనుకనే బలగం సినిమా ప్రజలు ఆదరిస్తున్నారు . మీరు ఇచ్చుక పోవద్దు రా కొడకా ఇదీ బలగం సినిమా అంతః సారం. విచ్ఛిన్న మైన బందాలు, దూరమైన దారులు, యాది మనాది పర్యంతమైన అన్నా తమ్ముళ్ల మధ్య లుప్తమైన మాటలు, అక్క చెల్లెళ్ళ మధ్య కానరాని నెరను ఇదే బలగం సినిమా ని కట్టిపడేసిన అంశాలు.

ఇందులో మందు ఉంది, మతం ఉంది, మూడ నమ్మకాలు ఉన్నాయి అని హేతువు వెతుక్కునే హేతువాదులు తార్కిక వాదులు ప్రజల జీవనంలో భాగం అయిన ప్రజా ఇచ్చను సహానుభూతి తో అర్థం చేసుకోవాలి తప్ప హేళన చేయడం మానవత్వం అనిపించుకోదు. ఇవ్వాళ గుడిలో బడిలో బలుల పేర పరివ్యాప్తం అయిన సాంస్కృతిక ఫాసిజం తో పోలిస్తే , పిట్టకు ఇంత పెట్టి, దండం పెట్టడం అవివేకమూ, అజ్ఞానమూ కాదు. అది ఒక పరంపర. శోకం. తెలంగాణ ఉత్సవం. ఆ బాధ యాతన అనుభవించిన వాళ్ళకే తెలుసుద్ది. సినిమాని కేవలం సినిమా గానే చూడమని చెప్పడం లేదు. ఒక ప్రాంత అభివ్యక్తికి ఉన్న వైవిధ్యాన్ని, విలక్షణతనీ చూడండి.

- గుర్రం సీతారాములు

## తహసిల్దార్, ఎస్.ఐ.లను
# సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మండలంలో కొత్తగా విధుల్లోకి చేరిన భీమదేవరపల్లి మండల తహసిల్దార్ హరికృష్ణ, ముల్కనూర్ ఎస్సై మహేందర్ లను గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.





ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను వారికి వివరించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్ కుమార్, సెక్రటరీ మోర కుమార్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గుడికందుల కిషోర్, క్లబ్ మార్కెటింగ్ కమ్యూనికేషన్ చైర్ పర్సన్ ఉడుత శ్రీనాథ్ పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వేలేరు ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి జెండాను పార్టీ మండల అధ్యక్షులు కాట్రేవుల రాజు యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి ముద్దసాని వీరన్న, బీజేవైఎం అధ్యక్షులు మాలోతు రాజు, సోషల్ మీడియా అసెంబ్లీ కో కన్వీనర్ చొప్పరి రాజేష్, బూత్ కమిటీ సభ్యులు అందే యాదగిరి, పొర్ల గణపతి,యువ నాయకులు కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హుస్నాబాద్ 06 ఏప్రిల్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండా గద్దె వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ పండిత్ దిన్దాయల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు అనంతరం బీజేపీ పార్టీ జెండాను బత్తుల శంకర్ బాబు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణు యాదవ్, కోమటి స్వర్ణలత, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణు గోపాల్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా జగిత్యాల కొత్త బస్టాండు నుండి కొండగట్టు వెళ్లదారిలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద వివిధ జిల్లాల నుంచి కొండగట్టు వెళుతున్న దీక్షాపరులకు పండ్లు, నీళ్ళు అందించారు. పాల్గొన్న మానపురి మహేష్, గాజుల రాజేందర్, కిరణ్, ప్రదీప్, గోపి రావు, గంగాధర్, పద్మశాలి సేవా సంఘ ఉపాధ్యక్షులు చింతకింది రవిచందు, జితేందర్, హరి, బోగ చిన్న జి. ఆర్.

# యాసంగి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్ల నిర్వహణ
- జిల్లా వ్యాప్తంగా 200 సెంటర్లు ఏర్పాటు
- ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ నెంబర్ 6303928718 ఏర్పాటు

**జనగామ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు సమన్వయ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2022-23 యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సిద్ధంగా ఉండాలని జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో ( 111 ), ప్రాథమిక సహకార సొసైటీల ఆధ్వర్యంలో (89) మొత్తం గాను 200 సెంటర్లను ఏర్పాటు చేయుటకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, జిల్లాలో 32 లక్షల గన్నీస్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయా సెంటర్లలో కావలసిన సౌకర్యాలు వేయింగ్ మిషన్స్, టార్పాలిన్స్ , గన్నీస్, మ్యాచర్ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం యాసంగిలో వ్యవసాయ శాఖ అంచనా మేరకు రెండు లక్షల 30, వేల మెట్రిక్ టన్నుల దాన్యం రావచ్చునని, జిల్లాలోని (18) బాయిలర్, (33) రా రైస్ మిల్లర్లు ఆన్ లోడింగుకు సిద్ధంగా ఉండాలని మ్యాచ్చార్ వచ్చాకనే రైతులకు టోకెన్లు ఇవ్వాలని, సెంటర్ల ద్వారా కొనుగోలు చేసే దానియాన్ని రవాణా చేయుట విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందే లారీల నెంబర్లు కేటాయించాలని రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయు సమయంలో లారీలవారు ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని, ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు రసీదులు ఇవ్వాలని, ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు తరలించాలన్నారు, సిఓలు, మండల ప్రత్యేక అధికారులు, క్లస్టర్స్, ప్రతి సెంటర్ ను ప్రతిరోజు సందర్శించాలని టోకెన్ ఇచ్చేముందు క్రాఫ్ డాటా సర్వే నెంబర్లను సరిచూసుకోవాలన్నారు, గత ఏడాది కొన్ని కొన్ని చోట్ల కొన్ని కొన్ని పొరపాట్లు జరిగాయని మళ్లీ అలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు అందుకు అనుకూలంగా సెంటర్ ల వారిగా సిబ్బంది వివరాలను అందించడం జరుగుతుందని రైతు నుండి కొనుగోలు చేసి గోదాముకు తరలించేంతవరకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు, ధాన్యం రవాణా చేయుట, సెంటర్ల నిర్వహణ, తదితర అంశాలపై ఎలాంటి ఫిర్యాదులైన ఈ కంట్రోల్ రూమ్ కు చేయవచ్చుని ఈ కంట్రోల్ రూమ్ నెంబర్ 6303928718 లో సిబ్బంది అందుబాటులో



ఉంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ఘన్పూర్, జనగామ, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, మధుమోహన్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామ్ రెడ్డి, డిసివో కిరణ్ కుమార్, డిసిఎస్ఓ ఎం.రోజా రాణి, డిఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ ఎఫ్సిఐ అధికారి, ప్రకార్ వర్మ, డివిజనల్ మేనేజర్ శశి కుమార్, అధికారులు, అన్ని మండలాల తాసిల్దార్లు, డిపిఎంలు, సిఓలు, మండల ప్రత్యేక అధికారులు క్లాస్టర్ సిబ్బంది, రైస్ మిల్లర్లు బల్దే వెంకన్న, జయహరి, పెద్ది వేంకటనారాయణ గౌడ్, ప్యాడ్ కాంట్రాక్టర్స్, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**గొల్లపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని అంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను హనుమాన్ దీక్షాపరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్న ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్



జయంతి ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అంజన్న భక్తులు మాల విరమణ చేశారు. అంజన్న భజన సంకీర్తనలతో అంజన్న భక్తుల నామస్మరణలతో గ్రామాలు మార్మోగాయి. ప్రత్యేక పూజలు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంత్రి కొప్పుల ఈశ్వర్ గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మండలంలోని రాఘవపట్నం గ్రామంలోని శ్రీ గుండు అంజనేయ స్వామి ఆలయాన్ని గోవిందు పల్లెలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి అంజన భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ పూజారులు పూర్ణకుంభాభిషేకంతో ఘన స్వాగతం పలికి మంత్రిని ఆలయాలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రికి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. అనంతరం గర్భగుడిలోని అంజన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు పూజారులు ఆశీర్వచనాలు అందించి లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండోల జిల్లా చైర్మన్ డాక్టర్ సుంకిశానీ రాజ సుమన్ రావు, ఎంపీపీ శంకరయ్య వైస్ చైర్మన్ సత్తయ్య, జెడ్పిటిసి జలంధర్ ఎఎంసి చైర్మన్ హన్మండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, బాబు,





పట్టణ శాఖ అధ్యక్షుడు జలంధర్, యూత్ అధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్వి మండల శాఖ అధ్యక్షుడు చందు, సర్పంచ్ లు రాగం శంకరయ్య, ముస్కు శంకరవ్వ, ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, ఒడ్నాల అంజి, గొల్లపల్లి ప్రజామంటలు రిపోర్టర్ అంకం భూమయ్య, అంజన్న దీక్షపరులు భక్తులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా జగిత్యాల

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ 5నెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ కార్యక్రమం (2వ బ్యాచ్ ) పూర్తి చేసుకోగా ఫేర్ వెల్ కార్యక్రమానికి హాజరై, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అంతకుముందు అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను కోరగానే మంత్రి కొప్పుల కృషితో ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేయటం జరిగింది. రాష్ట్రంలో 11వ బిసి స్టడీ సర్కిల్ జగిత్యాల జిల్లా కి రావడం జరిగింది. మంత్రి గంగుల కమలాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఎవరు దొంగలించలేనిది విద్య. ఉన్నత ఉద్యోగ సాధన ద్వారా సమాజంలో గౌరవం. ఒక కోటి రూపాయలతో లైబ్రరీ నిర్మాణం చేపట్టడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి 5 జూనియర్ కాలేజీలు,ఒక డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీ మంజూరు చేయటం జరిగింది. నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయటం ద్వారా జగిత్యాల ప్రజలకు చాలా ఉపయోగం. లీకేజీ అనేది చాలా బాధాకరం. దోషులను కఠినంగా శిక్షించాలి. నిరుద్యోగులు, యువతను ఆగం చేసే విధంగా కొందరు ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ



కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, కౌన్సిలర్ ఆరుముల్ల నర్సమ్మ,స్టడీ సర్కిల్ డైరెక్టర్ లు శ్రీకాంత్, నరేష్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు అరీఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** టెన్త్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కర్ణాకర్ అన్నారు. కొన్ని రాజకీయ పార్టీల కుట్రలతో పదో తరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని అన్నారు. పేపర్ లీకేజీలతో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మానసిక ఆందోళన గురి అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి పేపర్ లీకేజీలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సాతురి చిరంజీవి, సురేష్, జోగు రాజు, వెంకటేష్ నాయక్, శ్రీను, సంపత్ లు పాల్గొన్నారు.

# జై బోలో శ్రీ హన్మాన్ కీ... భోలో శ్రీరామ్ కి....
## కనుల పండువగా హనుమాన్ జన్మోత్సవ్ వేడుకలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** శ్రీ హన్మాన్ జన్మోత్సవ్ వేడుకలు గురువారం కన్నుల పండువగా, భక్తి పారవశ్యంతో జరిగాయి. ఉదయం నుంచే ఆలయాలు శ్రీఆంజనేయస్వామి సంకీర్తనలతో మారుమోగాయి. భక్తుల రద్దీతో



హన్మాన్ ఆలయాలు కిక్కిరిసిపోయాయి. వేలాది మంది భక్తులు శ్రీహనుమంతుడిని దర్శించుకొని పూజలు చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలు అందరిని ఆకట్టుకున్నాయి. న్యూ బోయిగూడలో లోని జై శ్రీరామ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కు చెందిన యువకులు శ్రీరాముడు, శ్రీహనుమంతుడి భారీ విగ్రహాలతో బోయిగూడ నుంచి తాడ్ బండ్ శ్రీహన్మాన్ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి, పూజలు నిర్వహించారు. అన్నదానాలు, శోభాయాత్రలను ప్రారంభించారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో
# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**మహాదేవపూర్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టులకు నిరసనగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై



బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి లు మంథని రాజేందర్, బొల్లం కిషన్, సురం మహేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గోమాస సంతోష్, మద్రి యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుడే శేఖర్, బీజేవైఎం అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ స్టేషన్ ఘన్ పూర్
# నియోజకవర్గ అధ్యక్షుడిగా చక్రపాణి

**వేలేరు ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** బీఎస్పీ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తనను నియమించినట్లు వేలేరు మండల కేంద్రానికి చెందిన మోకినపల్లి చక్రపాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన



సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనకు నియామాక పత్రం అందజేసినట్లు తెలిపారు. బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారానికై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## న్యూ బోయిగూడలో
# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**సికింద్రాబాద్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ లో శ్రీహన్మాన్ జన్మోత్సవ్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జై



శ్రీరామ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర అందరిని ఆకట్టుకుంది. శ్రీరాముడు, హనుమంతుడి పెద్ద విగ్రహాలతో ఐడీహెచ్ కాలనీ నుంచి తాడ్ బండ్ లోని శ్రీఆంజనేయస్వామి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. భాజా భజంత్రీలతో, యువకుల నృత్యాలతో శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం భీమదేవరపల్లి మండలంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి



గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ముల్కనూర్ బిజేపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. బీజేపీ పార్టీలో ఉన్నందుకు ప్రతి కార్యకర్త గర్వపడాలని అన్నారు. డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ ఏ ఆశయంతో అయితే పార్టీ స్థాపించారో అవే ఆశయాలను ఈరోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, కుటుంబ, ప్రజా వ్యతిరేక పాలనను వ్యతిరేకించేందుకు అందరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దొంగల కొమురయ్య, ఉసకోయిల ప్రకాష్, కిషన్, దుర్గసింగ్, అంబీర్ కవిత, చిదురాల రమేష్, అయిత సాయి, పులుగు కర్ణాకర్ రెడ్డి, మీస మహేష్, శివసాగర్, తాళ్లపెల్లి సతీష్, పోడేటి బిక్షపతి, నోముల బిక్షపతి, సోప్పరి నవీన్, సంపత్, ఉదయ్, సదానందం, వెంకటయ్య పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో భాస్కర్, ఎస్సై మహేందర్

**పరీక్షా కేంద్రం ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మండల పరిధిలోని 10 వ, తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం భీమదేవరపల్లి ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు



కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా, అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అన్నారు. ములుకనూరు ఎస్సై మహేందర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్షా కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అన్నారు. పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు వేయడం జరిగిందని తెలియజేశారు. తనిఖీల్లో ముల్కనూర్, రత్నగిరి, ముస్తఫాపూర్ పంచాయతీ సెక్రెటరీలు జే. పూర్ణచందర్, సరిత, వినయ్ కిరణ్ లు పాల్గొన్నారు.



**డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం, జయంతి ఉత్సవాలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్. జనగామ జిల్లా నుండి పాల్గొన్న కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓలు మధు మోహన్, కృష్ణవేణి, డిఆర్డిఓ జి. రామ్ రెడ్డి, డిపీఓ వసంత, ఆర్టిసి డిఎం, మున్సిపల్ కమీషనర్ రజిత, ఎస్సి కార్పోరేషన్ ఈడి కొర్నియెల్స్, డివిహెచ్ డా. మనోహర్, ఆర్టిఓ శ్రీనివాస్.**

## చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో కలపాలి

**కలెక్టర్ ఆఫీసులో వినతి పత్రం సమర్పణ**

**హుస్నాబాద్ 06 ఏప్రిల్ (ప్రజామంటలు):** ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో ప్రకారం అక్కన్నపేట మండలంలోని జనగామ కేశవాపూర్ రేగొండ గౌరవెల్లి తదితర గ్రామాలను హుస్నాబాద్ మండలంలో విలీనం చేసింది.



హుస్నాబాద్ మండలం తమ గ్రామానికి అన్ని రకాలుగా అనుకూలంగా, సౌకర్యవంతంగా ఉంటుందని, అందుకే తమ గ్రామాన్ని అక్కన్నపేట మండలంలో నుంచి హుస్నాబాద్ మండలంలో విలీనం చేయాలని కోరుతూ చౌటపల్లి గ్రామస్తులు వందమంది సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్.కె. అబ్దుల్ రెహమాన్ కు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చుంచు పరంధాములు, జనగామ వేణుగోపాల రావులు అందించారు.

# అంజన్న భక్తుల రాస్తారోకో

- ఒక వర్గం వారు తమపై దాడికి యత్నించారు అంటూ నిరసన
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత
- డీఎస్పీ ప్రకాష్ జోక్యంతో శాంతించిన అంజన్న భక్తులు

**గొల్లపల్లి ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలోని జగిత్యాల ధర్మారం-ప్రధాన రహదారిపై అంజన్న మాలదారులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి గురువారం నిరసన తెలిపారు అయితే అంజన్న భక్తుల నిరసనతో హనుమాన్ శోభాయాత్రను గ్రామంలోని ఓ వీధి గుండా వెళ్తున్న క్రమంలో ఒక వర్గానికి చెందిన నలుగురైదుగురు ఆకతాయిలు అంజన్న ఉత్సవ మూర్తిపై కర్రను విసిరి తమ మనోభావాలు దెబ్బతీయటమే కాకుండా భౌతిక దాడికి యత్నించారు అంటూ హనుమాన్ దీక్ష స్వాములు ఆరోపించారు. తమపై దాడికి యత్నించిన ఒక వర్గం వారు వచ్చి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఇరువర్గాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఊరి గ్రామ పెద్దలు వివాదాన్ని శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవాలని సూచించినప్పటికీ ససే మీరా అంటూ హనుమ దీక్ష పరులు రోడ్డుపై భీష్మించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది విషయం తెలుసుకున్న డి.ఎస్.పి. ప్రకాష్



పాటు ఇరువర్గాలు పెద్ద ఎత్తున తరలి రావడంతో గ్రామంలో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి చిల్వకోడూరు తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన హనుమాన్ దీక్షపరులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. హనుమాన్ దీక్ష పరులు సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డుపై వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం ధర్మపురి సిఐ కోటేశ్వర్ ఎస్సై దత్తాద్రి పోలీస్ సిబ్బందితో తరలివచ్చి ఇరు వర్గాలతో మాట్లాడినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వివాదానికి కారకులైన వారిని తీసుకువచ్చి క్షమాపణలు చెప్పించాలంటూ పట్టు పట్టారు. చివరికి డిఎస్పి ప్రకాష్ సిఐ కోటేశ్వర్ ఎస్సై దత్తాద్రి ఇరవర్గాలతో మాట్లాడి వివాదానికి కారకులైన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక నియంత కుటుంబ పాలన కొనసాగుతుందని, ఈ అవినీతి పాలనను అంతమొందించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, నీతివంతమైన పాలన పారదర్శకమైన నిబద్ధతతో కూడిన పాలన కావాలంటే భారతీయ జనతా పార్టీ బలపరచాలని, దీనికి కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ఇన్చార్జి పాపారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి, ఉడుగుల రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి గాడి పల్లి ప్రేమలతా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, ఓబిసి మోచ్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, యువ మోర్చా అధ్యక్షులు మహిపాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు



సోమిడి వెంకటరెడ్డి, ట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలతి తోకల హరీష్, క్రాంతి పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం, జెండా ఆవిష్కరణ

**తరిగొప్పుల ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతా పార్టీ జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ , మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప మరియు జనగామ జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... దేశం కోసం ధర్మం కోసం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని అన్నారు ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శి పబోజు రాం బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, కొన్ని రాజు యువ మోర్చా




మండల అధ్యక్షులు జంగ వీరకుమార్ మరియు సోషల్ మీడియా మండల కో కన్వీనర్ మేకల కిష్టయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బట్టు జకరయ్య పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మరియు మిఠాయి పంపిణి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిదిగా మండల ఇంచార్జి పుదారి అరుణ పాల్గొన్నారు. అరుణ మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలు నిబద్దతతో పని చేస్తువునరాని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ని అక్రమ%శీ%గా అరెస్టు చేసి జైలుకు పంపారు. కవిత కేసుని డైవర్ట్ చేయడానికే రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ని జైలుకు పంపారు అని రాష్ట్ర లో జరుగుతున్న ఈ నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. వచ్చేది బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు సుంచు రణధీర్, బాలు, ఉప



అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి సతీష్, బీజేవైఎం ఉప అధ్యక్షులు మహేందర్, ప్రసాద్, నరేందర్, మధు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ 12% రిజర్వేషన్లు ఏమయ్యాయి...?

- అమలు చేయాలని డిమాండ్...

**కరీంనగర్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామనే హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకోవాలని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోకుంటే మైనారిటీలు ప్రతిపక్ష పార్టీగా పోరాడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు సాధ్యమేనని చెప్పారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు చేయాలని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించినా... న్యాయ వివాదాల వల్ల సాధ్యం కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోగానే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీనిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్. 7 సంవత్సరాలు పూర్తయినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పుతే తల నరుక్కుంటానని బహిరంగంగా చెప్పిన కేసీఆర్ మరి 12% రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇప్పటికైనా ముస్లిం మైనారిటీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ అమలుపరిచి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీలు అంత ఏకమై ఎన్నికల సమయంలో ప్రభుత్వానికి మరొక ప్రతిపక్షంగా పనిచేస్తామని హెచ్చరించారు.

## హుజురాబాద్‌లో హనుమాన్ జన్మోత్సవ్

**హుజురాబాద్ ఏప్రిల్ 06 (ప్రజామంటలు):** ఆంజనేయ స్వామి చిన్న జయంతిని పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, రంగనాయకుల గుట్ట వద్దగల పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయాల్లో వేద పండితులు శాస్త్రోత్సహంగ



నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు. జయంతిని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు ఆంజనేయ స్వామి విగ్రహాన్ని అందంగా అలంకరింపజేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాన్ని కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాస్కర్ శర్మ, తిరునగరి తిరుమలేష్, ప్రదీప్, దేవాలయ చైర్మన్ భూసారపు బాపురావు, ఉద్యోగులు భాష బోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష హాల్లోకి ఫోన్ నిషేధం సర్

**ఫోన్ లేకుండా వెళ్లాలని సిపికి కానిస్టేబుల్ సూచన**

**డ్యూటీ నిబద్దకు అభినందన...500 క్యాష్ రివార్డు అందచేత**

**హైదరాబాద్,ఏప్రిల్6 (ప్రజామంటలు):** పదో తరగతి ప్రశ్నపత్రాలు వాట్సాప్‌లో వైరల్ అవుతుండటంతో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ స్వయంగా గురువారం పరిశీలించారు. ఈ క్రమంలో ఎల్‌బీనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల ముందు సీపీ కారు ఆగింది. దీంతో అక్కడున్న పోలీసులు అప్రమత్తమై సీపీకి సెల్యూట్ చేశారు. అయితే పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న సీపీని అక్కడ విధుల్లో ఉన్న ఓ మహిళా కానిస్టేబుల్ ఆపింది. సీపీ సర్.. పరీక్షా కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదు అని మహిళా కానిస్టేబుల్ చెప్పింది. దీంతో చౌహాన్ తన వద్ద ఉన్న ఫోన్‌ను మహిళా కానిస్టేబుల్‌కు అప్పగించి లోపలికి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్‌ను సీపీ డీఎస్ చౌహాన్ అభినందించారు. క్యాష్ రివార్డు రూ. 500 ఆమెకు అందజేశారు. మహిళా కానిస్టేబుల్ కల్పన ఎల్‌బీనగర్ పోలీసు స్టేష న్‌లో పని చేస్తోంది. తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించిన మహిళా కానిస్టేబుల్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది.

## సలేశ్వరం జాతరలో విషాదం

**జాతరకు వెళ్లిన ఇద్దరు భక్తుల మృతి**

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్6 (ప్రజామంటలు):** నల్లమల అడవుల్లోని సలేశ్వరం జాతరలో విషాదం నెలకొంది. సలేశ్వరం జాతరకు వెళ్లిన ఇద్దరు భక్తులు మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని వనపట్ల గ్రామానికి చెందిన భక్తుడు గుండెపోటుతో మృతి చెందగా, వనపర్తి జిల్లాకు చెందిన మరో



యువకుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. గతంలో ఎన్నడూ రానంత భక్తజనం ఈ ఏడాది సలేశ్వరం జాతరకు తరలివచ్చారు. సలేశ్వరం ఆలయం వద్దకు వెళ్లే దారిలో భక్తులు బారులు తీరారు. మన్ననూర్ నుంచి సలేశ్వరం జాతరకు వచ్చే మార్గాల్లో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. సలేశ్వరం జాతర ఈ నెల 5వ తేదీన ప్రారంభమైంది. రేపటి వరకు జాతర కొనసాగనుంది. ఉగాది తరువాత తొలి పౌర్ణమికి జాతర మొదలవుతుంది. సలేశ్వరం లింగమయ్య దర్శనానికి ఉమ్మడి జిల్లాతోపాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమస్తారు. దాతలు ఉచిత అన్నదాన శిబిరాలు, చలివేంద్రాలు, వసతి ఏర్పాటు చేశారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు స్వామి దర్శనానికి వస్తుంటారు.

## తీన్మార్ మల్లన్న బెయిల్ కేసు 10కి వాయిదా

**హైదరాబాద్,ఏప్రిల్6 (ప్రజామంటలు):** తీన్మార్ మల్లన్న బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపిన మల్కాజిగిరి కోర్టు, బెయిల్‌పై తదుపరి విచారణ ఏప్రిల్ 10 కి వాయిదా వేసింది. తీన్మార్ మల్లన్నపై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 90 కేసులు నమోదయ్యాయి. నోటీసు ఇవ్వకుండా తన భర్తను అరెస్ట్ చేశారని మల్లన్న భార్య మమత ఏప్రిల్ 3న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీన్మార్ మల్లన్నపై పీటీ వారెంట్ జారీ ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించే అవకాశం ఉందని మల్లన్న తరపు న్యాయవాది వాదించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి సీఎం కేసీఆర్, కవిత,మంత్రి కేటీఆర్ పై అనుచిత పదజాలంతో తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేశారని ప్రభుత్వ అడ్వొకేట్ రూపేందర్ కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు.. తీన్మార్ మల్లన్నపై ప్రిజనర్ ఆన్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్ దాఖలు చేయొద్దని పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది.

# అసలు గేమ్ ఛేంజర్..దిల్‌రాజు

### బాబాయికి బదులు అబ్బాయి ఎంపిక



ఆర్‌ఆర్‌ఆర్ సక్సెస్ తో వచ్చిన కిక్ ఎంజాయ్ చేసే పనిలో ఉన్నాడు రాంచరణ్. ప్రస్తుతం తన వైఫ్ ఉపాసనతో కలిసి దుబాయ్ ట్రిప్ లో జాలీగా గడుపుతున్నాడు. ఈ బ్రేక్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ లోకి దిగనున్నాడు. అదే 'గేమ్ ఛేంజర్'. దిల్ రాజు నిర్మాతగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో చెర్రీ ఈ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి దిల్ రాజు కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశాడు. శంకర్ మొదట నాకు 45 నిమిషాల కథను వినిపించాడు. దీనికి పవన్ కళ్యాణ్ అయితే బాగుంటుందని ముందే ఫిక్స్ అయ్యాడు. కానీ, కథ విన్న తర్వాత దీనికి రాం చరణ్ అయితే సరిగ్గా సరిపోతుందని చెప్పా. ఇదే విషయం చెర్రీకి ఫోన్ చేసి చెప్పాను. ఫోన్లో కథ విన్న తర్వాత అతను కూడా వెంటనే ఓకే అనేశాడు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఇలా పట్టాలెక్కబోతోంది అంటూ వివరించాడు. పొలిటికల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కియారా అద్వానీ ఫిమేల్ లీడ్. అంజలి, ఎస్ జే సూర్య, శ్రీకాంత్, నవీన్ చంద్ర తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ కు థమన్ ను మ్యూజిక్ డైరెక్టర్ గా ÷నైల్ చేశారు. సమాజంలోని లోపాల్ని వేలెత్తి చూపిస్తూనే కమర్షియల్ హంగులను బాగా దట్టించడంలో శంకర్ సిద్ధ హస్తుడు. ఓ వైపు సోషల్ మెసేజ్‌లు ఇస్తూనే మరోవైపు కావలిసినంత ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తాడు శంకర్. ఇక ఆయనతో సినిమాలు చేయాలని కోలీవుడే కాదు టాలీవుడ్ హీరోలు కూడా ఆరాటపడుతుంటారు. ప్రస్తుతం ఆయన రామ్‌చరణ్‌తో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్నాడు. ఇటీవలే విడుదలైన టైటిల్ పోస్టర్, ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.







# భారీ అంచనాలతో నేడు రావాణాసుర

రవితేజ రావణాసుర సినిమాతో ప్రేక్షకలు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ సినిమాలో రవితేజ నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అన్ని రకాలుగా ఈ సినిమాని పెద్ద ఎత్తున ప్రమోట్ చేస్తున్నారు మేకర్స్. 7న శుక్రవారం నాడు ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. ఈ సినిమాని పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో పలు ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. అదేమిటంటే సాధారణంగా సినిమా ప్రమోట్ చేస్తున్నప్పుడు సినిమా కథ ఎలాంటిది లేదా మెయిన్ పాయింట్ ఏమిటి అనే విషయాన్ని రివీల్ చేసేందుకే మేకర్స్ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కానీ ఈ సినిమా విషయంలో అసలు మెయిన్ పాయింట్ ఏంటి? సినిమా ఎలాంటి నేపథ్యంలో సాగుతోంది అనే విషయాన్ని ఎక్కడా రివిల్ కాకుండా చూసుకుంటున్నారు. దాదాపు ఐదుగురు హీరోయిన్లు ఈ సినిమాలో నటిస్తున్న గాని ఎవరి పాత్ర ఏమిటి అనే విషయం మీద కూడా క్లారిటీ రాకుండా చాలా సీక్రెట్ గా మెయింటైన్ చేస్తున్న వ్యవహారం హాట్ టాపిక్ అవుతుంది. ఎవరికి వారే అంటే ఒకపక్క దర్శకుడు సుధీర్ వర్మ మరోపక్క హీరో రవితేజ ఇంకో పక్క నిర్మాత అభిషేక్ ఎవరికి వారే సినిమా మీద తమదైన శైలిలో అంచనాలు పెంచే ప్రయత్నాలు చేస్తున్నారు. దర్శకుడు అయితే సినిమాలో ఎవరు ఊహించిన సర్ ప్రైజ్ ఉంటాయని అవి చెప్పడం కంటే థియేటర్లో చూస్తేనే ఎగ్జైట్ అవుతారని చెప్పుకొస్తున్నారు. సాధారణంగా థ్రిల్లర్ సినిమా అంటేనే ట్విస్టులతో ఉంటుంది కానీ ఈ సినిమాలో అంతకుమించి ఉంటాయని ప్రచారం అయితే సినిమా యూనిట్ చేస్తుంది. కానీ కథ విషయంలో కానీ మెయిన్ పాయింట్ విషయంలో కానీ ఎక్కడా బయటపడటం లేదు.



# నాని దసరాకు ధమాకా

### వందకోట్ల క్లబ్బులో చేరిక

ఎట్టకేలకు నాని ఘన విజయం అందుకోవడమే గాకుండా... ప్యాన్ ఇండియన్ సినిమాగా వచ్చిన దసరా బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటింది. తెలుగు, తమిళ, మళయాలం, కన్నడ భాషల్లో విడుదలైన ఈ పీరియాడిక్ డ్రామా పాజిటివ్ రివ్యూలను సంపాదించుకుంది. అక్కడక్కడా డివైడ్ టాక్ వినిపించినా అవి కలెక్షన్లపై అంతగా ప్రభావం చూపలేకపోయాయి. తాజాగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. వంద కోట్లు కొల్లగొట్టింది. దీంతో నాని ట్విటర్ ద్వారా తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. 'మా కష్టానికి మీరిచ్చిన గిఫ్ట్ దసరా విజయం' అంటూ పోస్ట్ చేశాడు. 'ఈగ' కలెక్షన్లను మినహాయిస్తే ఈ అరుదైన రికార్డుతో నాని కూడా వంద కోట్ల క్లబ్బులో చేరిపోయాడు. తెలంగాణ పెద్దపల్లిలోని సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. మొదటి సినిమాతోనే దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మంచి గుర్తింపును దక్కించుకున్నాడు. నానిని ఇంతకు ముందెన్నడూ చూడని రోల్ లో చూపించి సక్సెస్ అయ్యాడు. సినిమాను నిర్మించిన ఎస్ఎల్వీ సంస్థ సైతం ఈ బాక్సాఫీస్ విజయంపై సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేసింది. తమ సినిమా ఇండియాలోనే కాకుండా యూఎస్ లో కూడా మంచి వసూళ్లను రాబట్టిందని తెలిపింది. విడుదలైన ఆరు రోజుల్లోనే దసరా వంద కోట్ల క్లబ్బులో చేరింది. నాని కెరీర్లో ఇదొక మైలు రాయి లాంటిది. ఓవర్సీస్ లోనూ దీనికి మంచి స్పందన రావడం సంతోషంగా ఉందని సంస్థ పేర్కొంది.

# కార్యకర్తలే బండి బలగం అన్న అపర్ణ

'బలగం' సినిమా ఇప్పుడు ప్రజల గుండెల్లో బలమైన ముద్ర వేసింది. అందుకే ఈ సినిమా గురించే అంతా మాట్లాడుకుంటున్నారు. ఇప్పుడు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ భార్య అపర్ణ కూడా ఇదే బలగం గురించి మాట్లాడారు. అరెస్టయి జైల్లో ఉన్న బండి సంజయ్‌ను కలిసి బయటకు వచ్చాక మీడియామాట్లాడింది. రాజకీయాలు ఎప్పుడూ ఇంటి బయటే ఉండాలి, ఇంట్లోకి రాకూడదు అని సంజయ్ గారు చెపుతూ ఉండేవారు, మేము ఎదో బయపడతాం అని కాదు, పిల్లలు ముందు ఇలాంటివి చేస్తే వాళ్ళు భయపడతారు అని అంటూ, 'ఈమధ్య వచ్చిన 'బలగం' చూపిస్తే బాగుండేది, వాళ్ళకి కొంచెం ఎమోషన్స్ డెవలప్ అయ్యేవి, అని సంజయ్ గారు చెప్పారు అని అపర్ణ అన్నారు. నిజానికి బలగం చూసి కెసిఆర్ కటుఉంబ సంబంధాలను తెలుసుకుంటే మంచిదని అన్నారు.ఆలా ఈ 'బలగం' సినిమా ఎంతగా ప్రేక్షకుల ఆదరణ పొందిందో తెలుస్తోంది.



# మరోమారు సితార బ్యానర్‌లో వెంకీ అట్లూరి చిత్రం

పలు చిత్రాలకు రచయితగా పని చేసి దర్శకుడిగా మారిన వెంకీ అట్లూరి తన మొదటి చిత్రం 'తొలిప్రేమ'తో సూపర్‌హిట్ సాధించి దర్శకుడిగా నిరూపించుకున్నారు. తదుపరి 'మిస్టర్ మజ్ను', 'రంగ్‌దే' చిత్రాలను తెరకెక్కించి ఫర్వాలేదనిపించారు. తాజాగా ధనుష్ హీరోగా ఆయన దర్శకత్వం వహించిన 'సార్' చిత్రంతో సూపర్ సక్సెస్ అందుకున్నారు. 'రంగ్‌దే' చిత్రం కూడా ఈ బ్యానర్‌లోనే రూపొందింది. ఇప్పుడు ఇదే బ్యానర్‌లో ముచ్చటగా మూడో సినిమాకు శ్రీకారం చుట్టబోతున్నారు. గురవారం వెంకీ అట్లూరి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సితారా సంస్థ ఈ విషయాన్ని ప్రకటించింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నం.24 వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఉండబోతోంది. ఆయనతో చేస్తున్న మూడో చిత్రమిది అని పేర్కొన్నారు. ప్రస్తుతం సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో వరుస చిత్రాలు తెరకెక్కుతున్నాయి. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా 'టిల్లు స్క్వేర్', పంజా వైష్టవ్‌తేజ్4',తోపాటు మరో చిత్రం సెట్స్ మీదున్నాయి. అయితే వెంకీ అట్లూరి చిత్రం ఎవరితో ఉండబోతోంది, ఏ జానర్ కథ అన్న ఇంకా వెల్లడించలేదు.





# పద్మశ్రీ అందుకున్న కీరవాణి

### పెద్దన్నను చూస్తే గర్వంగా ఉందన్న రాజమౌళి

టాలీవుడ్ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్లిన కీరవాణి తాజాగా పద్మశ్రీ అందుకున్నాడు. రాష్ట్రపతి భవన్‌లో బుధవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కీరవాణి పద్మశ్రీ పురస్కారం తీసుకున్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డుల రెండో విడత ప్రధానోత్సవం బుధవారం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డులను అందజేశారు. కీరవాణితో పాటుగా తెలుగు రాష్ట్రాలనుంచి త్రియండి చినజీయర్ స్వామి పద్మభూషణ్ అందుకున్నాడు. ఇక కీరవాణి పద్మశ్రీ అందుకోవడంతో రాజమౌళి సంతోషం వ్యక్తం చేశాడు. పెద్దన్నను చూస్తుంటే గర్వంగా ఉందంటూ కీరవాణితో కలిసి దిగిన ఫోటోను ట్విట్టర్‌లో షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ తెగ వైరల్ అవుతుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com